
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 18, ఏప్రిల్ 2025 16 పేజీలు


8వ పేజీలో...

## మోసపూరిత రికార్డుల రద్దుకు భూభారతితో అవకాశం

కలెక్టర్ జితేష్ వి పాటిల్



# ఇక ఆన్‌లైన్ తరగతులు

## వచ్చే విద్యా సంవత్సరం నుండి అమలు

ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు సువర్ణ అవకాశం

ద్వితీయ భాష సంస్కృతం ప్రవేశ పెట్టేందుకు నిర్ణయం

తెలుగు పై పట్టు కోల్పోనున్న విద్యార్థులు

వ్యతిరేకిస్తున్న సంఘాల నేతలు

వచ్చే విద్యా సంవత్సరం రాష్ట్రంలో 100 కళాశాలలో ప్రారంభించనున్నారు. బోధనలో నాణ్యత పెంచే లక్ష్యంగా ఆన్లైన్ విధానాన్ని అమలు చేస్తున్నారు. బెంగళూరు కేంద్రంగా పనిచేసే ఎక్స్టెప్ ఫౌండేషన్ సహకారంతో పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన కళాశాలలో ఈ తరగతులు ప్రారంభిస్తారు.

2 లో..

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాలలను బలోపేతం చేసేందుకు అనేక రకాల చర్యలు తీసుకుంటుంది. వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి అమలుపై దృష్టి సారించింది. ఇప్పటికే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రత్యేక తరగతుల నిర్వహణతో పాటు ఎంసెట్ ఉచిత కోచింగ్ కూడా ఇస్తున్నారు. పలు కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా అమలు చేస్తున్నారు. దాతల సహకారంతో హాస్టల్ సౌకర్యం కల్పించడంతో విద్యార్థుల సంఖ్య పెరుగుతూ వస్తుంది. ఉచితంగా పుస్తకాలను అందజేస్తున్నారు. వృత్తి విద్యా కోర్సులను ప్రవేశపెట్టి విద్యార్థులకు ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేలా చర్యలు తీసుకుంటున్నారు. కంప్యూటర్ పై అవగాహన కల్పిస్తున్నారు. కళాశాలలో సౌకర్యాలను కల్పిస్తూ విద్యార్థుల సంఖ్య మెరుగుకు ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేస్తున్నారు. విద్యార్థుల ఆసక్తికి తగిన విధంగా వృత్తి విద్య కోర్సులను ప్రవేశపెడుతున్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వము, ఇంటర్ బోర్డు అధికారులు మరో అడుగు ముందుకేసి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆన్లైన్ తరగతులను నిర్వహించేందుకు నిర్ణయించింది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి(202526) ఆన్లైన్ తరగతులు ఎక్స్ స్టెప్ ఫౌండేషన్ సహకారంతో నిర్వహించనున్నారు.


16వ పేజీలో...

ప్రతీ పనిలోనూ ఉత్తరాది వారే

ఉమ్మడిజిల్లాలో సుమారు 15 వేల మందికి పైగా

నిర్మాణ, వ్యవసాయ, హమాలీ, గ్రానైట్ పరిశ్రమల్లో అధికం

వలస కూలీలకు అనువుగా భద్రాద్రి జిల్లా

## అవకాశాలను అందిపుచ్చుకుంటున్న..

# వలస కూలీలు

కొత్తగూడెం, ప్రభాతవార్త: "కాలం మారింది... జనాభా పెరిగారు.. అవసరాలు పెరిగాయి... అదే విధంగా ఖర్చులు కూడా పెరిగాయి... అయితే స్థానికంగా దొరికే పనులను చేసుకుంటూ కుటుంబ పోషణ చేయడం భారంగా మారుతుందని చాలా మంది మహానగరాలు, పెద్ద పెద్ద పట్టణాలకు పరుగులు తీస్తున్న తరుణంలో... మనకు తెలియని ఒక ట్రెండ్‌ని పరిచయం చేస్తూ... తమకు వచ్చిన కళ... ఎంతో అనుభవంతో చేసే పనితోనే వలస కూలీలు ఉపాధిని పొందుతున్నారు. ఇప్పుడు అదే ట్రెండ్ అయిపోయింది... స్థానికంగా ఉండే వారంతా ఇక్కడే ఉంటే ఖర్చులకు కూడా జీతం సరిపోవడం లేదని హైదరాబాద్‌కు పరుగులు పెరుడుతుంటే ఉత్తరాదిలే ఉండే వారు మాత్రం మన ప్రాంతాలకు వచ్చి జీవనోపాధి పొందుతున్నారు.

## రహదారుల అభివృద్ధితో..

# మెరుగైన జీవితం

చర్ల : (ప్రభాతవార్త) మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన తెలంగాణ చత్తీస్‌గఢ్ సరిహద్దులోని పూసుగుప్పలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ గురువారం పర్యటించారు. ఎల్ డ్వూ ఈ నిధులు సుమారు మూడు కోట్ల రూపాయల అంచనాతో చేపట్టిన రహదారి పనులు కల్వర్టులను ఆయన పరిశీలించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతం కావడంతో పర్యటన అత్యంత గోప్యంగా సాగింది. ద్విచక్ర వాహనంపై ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ తో ప్రయాణించారు. చర్ల పూసుగుప్ప ప్రధాన రహదారిపై నిర్మించిన కల్వర్టులను నిషితంగా పరిశీలించారు. అనంతరంలో పూసుగుప్ప నుండి చత్తీస్‌గఢ్

2వ పేజీలో...

ఎల్ డ్వూ ఈ నిధులు మారుమూల గ్రామాలకు మహర్దశ

సత్ఫలితాలు ఇస్తున్న చేయూత

సుమారు 200 వరకు లొంగుబాటు

ఎస్పీ రోహిత్ రాజు

# ఖమ్మంలో విషాదం

క్రైమ్ ఖమ్మం ఏప్రిల్ 17 ప్రభాతవార్త

ఇంట్లో కుటుంబ సభ్యులకు క్రికెట్ ఆడటానికి చెప్పి బయలుదేరి వెళ్లారు, ఈత రాకపోయినా ఇద్దరు సాహసించి ఈ ప్రమాదాన్ని తెచ్చుకున్నారు, మున్నేరు బ్రిడ్జి సమీపంలో ఈత నేర్చుకోవడానికి నీటీలోకి దిగారు, వెరసి నీటిలో కాలుజారి పడి కొట్టుకుపోయి మృతి చెందారు, ఈ సంఘటన ఖమ్మం జిల్లా కానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ పరిధి గురువారం చోటుచేసుకుంది,


2వ పేజీలో...

మున్నేరులో మునిగి ఇద్దరు మృతి

ఇరు కుటుంబాల్లో విషాదఛాయలు

## రహదారుల అభివృద్ధితో మెరుగైన జీవనం

(మొదటి పేజీ తరువాయి..)



బోర్డర్ ( 1.9 కిలోమీటర్లు ) నూతనంగా నిర్మించిన బిటి రహదారిని పరిశీలించారు.ఈ సందర్భంగా అక్కడ కొద్ది సేపు విలేఖర్లతో మాట్లాడారు.మారుమూగ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషిచేస్తుందని ఈ రహదారి నిర్మాణంతో అత్యంత మావోయిస్టు ప్రభావిత ప్రాంత గ్రామాలైన రాంపురం బీమారంపాడు ఉట్లపల్లి గ్రామాలకు చెందిన ఆదివాసీలకు ప్రయాణం అత్యంత సులభం అవుతుందని అన్నారు.ముఖ్యంగా వర్షాకాలం సీజన్ ఈ ప్రాంత ఆదివాసీలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. పోలీస్ శాఖ ఆదివాసీల కోసం చేపట్టిన చేయూత కార్యక్రమం సత్ఫలితాలు ఇస్తుందని ఇప్పటికే ఈ సంవత్సరం 220 మావోయిస్టులు సానుభూతి పరులు లొంగిపోయారని అన్నారు.లొంగిపోయిన మావోయిస్టులకు మెరుగైన జీవనం కల్పిస్తామని అన్నారు.పోలీస్ శాఖ తమ విజ్ఞప్తి ఒక్కటే అని అటవి ప్రాంతంలో ఉండి మావోలు సాదించేది ఏంలేని స్వచ్ఛందంగా లొంగిపోతే వారికి తగిన ప్రోత్సాహంతోపాటు జీవనోపాధికల్పిస్తామని అన్నారు.రహదారుల నిర్మాణంతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐ రాజువర్మ ఎస్.ఐ నర్సిరెడ్డి సిఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇక ఆన్‌లైన్ తరగతులు

(మొదటి పేజీ తరువాయి..)

ముందుగా హైదరాబాదులోని నాంపల్లి ఒకేషనల్ చంచల్ గూడా జూనియర్ కళాశాలలో కమ్యూనికేషన్ ఇంటర్వ్యూ నైపుణ్యాలపై విద్యార్థులకు మొదటిసారిగా ఆన్లైన్ తరగతులు ప్రారంభించారు. కాలేజీల్లో లెక్చరర్ల కొరత ఉంది. ఆన్లైన్ తరగతులతో లెక్చరర్ల కొరతను అధిగమించవచ్చు. తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లో విద్యాబోధన నిర్వహిస్తారు. రాష్ట్రంలో 423 ప్రభుత్వ జూనియర్ కాలేజీలు ఉన్నాయి. ముందుగా 100 కాలేజీల్లో వచ్చే విద్యా సంవత్సరం నుండి ఆన్లైన్ విద్యాబోధన ప్రారంభించి ఆ తర్వాత దశలవారీగా మిగిలిన కాలేజీల్లో ప్రారంభిస్తారు. ఆన్లైన్ తరగతులను లెక్చరర్లు, విద్యార్థులు స్వాగతిస్తున్నారు. ఆఫ్లైన్ ఆన్లైన్ తమకు ఎంతగానో ఉపయోగపడతాయని విద్యార్థులు అంటున్నారు. ఇది ఇలా ఉండగా రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ద్వితీయ భాషగా సంస్కృతము ప్రవేశపెట్టినందుకు ఇంటర్ విద్యాశాఖ నిర్ణయించింది. ప్రస్తుతము రాష్ట్రంలో ద్వితీయ భాషగా తెలుగు హిందీ ఉర్దూ ఫ్రెంచ్ అరబిక్ భాషలు ఉన్నాయి. వీటితోపాటు కొత్తగా సంస్కృతము ప్రవేశపెట్టనున్నారు. భారత రాజ్యాంగము 22 భాషలను గుర్తించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే భాషలకు ప్రాధాన్యత ఇస్తూ అమలు చేస్తున్నారు. ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీల్లో మార్కులు ఎక్కువగా వస్తాయని సంస్కృతాన్ని పెంచుకునేలా విద్యార్థుల్ని కళాశాలల యాజమాన్యం ప్రోత్సహిస్తుంది. దీంతో ఆయా కాలేజీల్లో తెలుగు సబ్జెక్టు పెద్దగా ఎవరు ఎంచుకోవడం లేదు. ఈ నేపథ్యంలో వివిధ కోణాల నుంచి ఆలోచించిన ఇంటర్ విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో కూడా ద్వితీయ భాషగా సంస్కృతాన్ని ప్రవేశ పెట్టేందుకు నిర్ణయించారు. ఇప్పటికే ఆయా కళాశాలల ప్రధానాచార్యులకు ఆదేశాలు జారీ చేశారు. ఎంతమంది విద్యార్థులు సంస్కృతం సబ్జెక్టు తీసుకునేందుకు ఆసక్తి చూపుతు న్నారో పూర్తిస్థాయి వివరాలను తెలియజేయాలని ఆదేశించడంతో ప్రధాన ఆచార్యులు అదే పనిలో నిమగ్నమయ్యారు. అన్ని కాలేజీల్లో సంస్కృతం ప్రవేశపెడతారా కొన్ని కళాశాలలకే పరిమితం చేస్తారా అనే విషయమై స్పష్టత రావాల్సి ఉంది. సంస్కృతాన్ని అన్ని కాలేజీల్లో ప్రవేశపెడితే తెలుగు సబ్జెక్టు అడ్రస్ లేకుండా పోవడం ఖాయం. మాతృభాషను మర్చిపోవాల్సిన పరిస్థితి నెలకొంటుందని పలువురు ఆందోళన చెందుతున్నారు. ఇది ఇలా ఉండగా గత ప్రభుత్వము జూనియర్ కాలేజీల్లో ద్వితీయ భాషగా సంస్కృతాన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయించగా అధ్యాపకుల సంఘాలన్నీ వ్యతిరేకించాయి. నిరసనలు తెలిపారు. విద్యార్థి సంఘాలు కూడా ఉద్యమించాయి. దీంతో గత ప్రభుత్వము నిలిపివేసింది. అధ్యాపకుల సంఘాలతో చర్చించకుండా కార్పొరేట్ కళాశాలల మాదిరిగానే సంస్కృతాన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయించుటము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు అధ్యాపకుల సంఘాల నాయకులు అన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రికి కూడా విన్నవించినట్లు సమాచారం. త్వరలో ద్వితీయ భాషగా మృతాన్ని ప్రవేశ పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ నిరసనలు తెలియజేసేందుకు అధ్యాపక సంఘాలు కార్యాచరణ రూపొందిస్తున్నాయి. మాతృభాషను పరిరక్షి ంచుకోవాల్సిన బాధ్యత తెలుగు రాష్ట్రాల అధ్యాపకులు, మేధావులు, విద్యావంతులు, తల్లిదండ్రులు, విద్యార్థులపై ఎంతైనా ఉంది. ఈ క్రమంలోనే తెలుగు భాష కనుమరుగు కాకుండా ఉండేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ద్వితీయ భాషగా సంస్కృతాన్ని ప్రవేశపెట్టకుండా చూసేందుకు వారంతా కార్యాచరణ రూపొందిస్తున్నారు.

# పోలింగ్ స్టేషన్లకు చేరిన నిర్వహణ డబ్బులు

**"వార్తా కథనానికి స్పందన.......**

**ఐకెపి సిబ్బంది ద్వారా పి ఎస్ లకు పంపకలు..**

**ఆనందంలో బిఎల్ఓ, వివో లు...**

చింతకాని ప్రభాతవార్త ఏప్రిల్ 17

గత పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఆయా పోలింగ్ స్టేషన్లలో ఎన్నికల సిబ్బంది కి నిర్వహణ,బోజనాలకు ఆనాడు ఖర్చుపెట్టినా ఐకేపీ వివో లు, బి ఎల్ వో లకు ఎట్టకేలకు పోలింగ్ స్టేషన్లకు డబ్బులు చేరాయి నెలలు గడుస్తున్న పార్లమెంట్ ఎన్నికల సమయంలో పెట్టిన నిర్వహణ ఖర్చులు సంబంధించిన డబ్బులు ఇవ్వటం లేదని ఈనెల 16వ తేదీన వార్త జాతీయ దినపత్రికలో ""పోలింగ్ స్టేషన్లో డబ్బు మాయమైనట్టేనా ""అనే కథనము ప్రచురించిన సంగతి తెలిసింది ...దీంతో స్పందించిన పంచాయతీరాజ్ అధికారులు మండలంలో ఐకెపి అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి మండలం లో ఉన్న 49 , బోనకల్లు మండలంలో 40 పోలింగ్ స్టేషను లకు ఖర్చుపెట్టిన విఓలకు బిఎల్ఓ లకు అందజేయవలసిన డబ్బులు వివరాలు సేకరించి అట్టి డబ్బును వారికి అందజేయడం జరిగిందనీ ఎంపీడీవో చుంచు శ్రీనివాసరావు తెలిపారు . పార్లమెంటు ఎన్నికలలో పోలీస్ స్టేషనులకు ఖర్చులు నిమిత్తం ఆయా మండల పరిషత్ కార్యాలయాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధి మంజూరు చేసిన సంగతి తెలిసిందే ఈ మధ్యలో ఆయా పోలింగ్ స్టేషన్ లకు అడ్వాన్స్ రూపంలో చింతకాని మండలంలో ఉన్న 49 పోలింగ్ స్టేషన్లో కు గానూ మొత్తం 1,71,500 ఖర్చు పెట్టాగా దీనిలో అడ్వాన్స్ గా 73,850 రూపాయలు మధ్య కాలం లో ఇచ్చారు మిగిలిన 96,650 రూపాయలు పెండింగ్ ఉండటంతో అట్టి డబ్బును , అదే విధంగా బోనకల్లు 40 పిఎస్ లకు సంబంధించి 1,40,000 ఖర్చు మొత్తం కాగా అందులో అడ్వాన్స్ గా 61 ,250 రూపాయలు మిగిలిన 78,750 రూపాయలు సంబంధించిన డబ్బును ఐకెపి అధికారులకు అందజేశారు ఈ సందర్భంలో బిఎల్ఓ లకు వివోలకు అందజేసినట్లు అ క్యూటెన్స్ కూడా తీసుకొని వెంటనే పంచాలని ఆయన ఐకెపి సిబ్బందిని కోరారు దీంతో ఇప్పటిదాకా డబ్బులు రాక ఇబ్బందులకు గురైన ఐకేపీ వివో ఎ లు ,బిఎల్ఓ లో ఆనందం వ్యక్తం చేశారు

## మైనర్ డ్రైవింగ్ స్పెషల్ డ్రైవ్ ముమ్మర తనిఖీలు

**15 మందిపై కేసుల నమోదు**

**నగరట్రాఫిక్ ఏసీపి శ్రీనివాసులు**

క్రైమ్ ఖమ్మం ఏప్రిల్ 17 ప్రభాతవార్త :

నగరంలో నిర్వహించిన ట్రాఫిక్ పోలీసులు తనిఖీలో 15 మంది మైనర్ డ్రైవర్ల పై కేసును నమోదు చేశామని నగర ట్రాఫిక్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, బాణాల శ్రీనివాసులు తెలిపారు, ఈ మేరకు గురువారం వివరాలను పత్రికలకు విడుదల చేశారు, కుల పోలీస్ కమిషనర్ సునీల్ దత్తుఆదేశాల మేరకు వేసవి సెలవులను దృష్టిలో పెట్టుకొని ప్రతిరోజు వాహనాలు తనిఖీ చేయమని ఆదేశించారు, ఈ నేపథ్యంలో స్కూల్ విద్యార్థులు మైనర్లు వాహనాలు నడిపే సందర్భంలో ప్రత్యేకంగా పెట్టారు, ప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న కరుణంలో రోడ్డు ప్రమాదంలో అరికట్టానికి ఈ తనిఖీలను చేపట్టారు, ఇటీవల కాలంలో మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడుతున్న తీరు పై నిఘాను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు, ఈ అంశాలను తీవ్రంగా పరిగణించిన ట్రాఫిక్ పోలీసులు, మైనర్ బైకులు, అతివేగ డ్రైవింగ్, పట్టుబడుతున్న క్రమంలో వారి తల్లిదండ్రులు సైతం పిల్లల కదలికలపై దృష్టి పెట్టాలని ప్రజలను పరుస్తున్నారు, ఒకవేళ మైనర్లు ప్రమాదాలు చేసి కేసు నమోదు అయితే, భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు, కొందరు యువకులు ద్విచక్ర వాహనాలకు సంబంధించిన సంస్థ ఇచ్చిన సైలెన్సను మార్చి అధిక శబ్దం వాటిని అమరుస్తూ పాద చారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు, నిబంధనలకువిరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు అన్ని పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేయాలని ఆదేశాలు ఇచ్చామన్నారు

## ఖమ్మంలో విషాదం

**మున్నేరులో మునిగి ఇద్దరు మృతి**

**ఇరు కుటుంబాల్లో విషాదఛాయలు**

క్రైమ్ ఖమ్మం ఏప్రిల్ 17 ప్రభాతవార్త

ఇంట్లో కుటుంబ సభ్యులకు క్రికెట్ ఆడటానికి చెప్పి బయలుదేరి వెళ్లారు, ఈత రాకపోయినా ఇద్దరు సాహసించి ఈ ప్రమాదాన్ని తెచ్చుకున్నారు, మున్నేరు బ్రిడ్జి సమీపంలో ఈత నేర్చుకోవడానికి నీటిలోకి దిగారు, వెరసి నీటిలో కాలుజారి పడి కొట్టుకుపోయి మృతి చెందారు, ఈ సంఘటన ఖమ్మం జిల్లా కానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ పరిధి గురువారం చోటుచేసుకుంది, ఇన్స్పెక్టర్ రడం భాను ప్రకాష్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి, ఉదయం 6:30 గంటల సమయంలో ఖమ్మం నగరం గుట్టల బజారు చెందిన ఒక విద్యార్థి, గాంధీ చౌక్ సాయిబాబా గుడి ప్రాంతానికి చెందిన మన విద్యార్థి ఇద్దరు స్నేహితులు, మీరు ఇరువురు దానవాయి గూడెం మున్నూరు బ్రిడ్జి సమీపంలో ఈత నేర్చుకోవడానికి నీటిలో దిగారు, గుట్టల బజార్ నివాసి కూచిపూడి బిన్విత్ (16) గాంధీ చౌక్కు చెందిన అన్నం కిరణ్ తేజ (16) ఈ ప్రమాదంలో మృతి చెందారు, ఇటీవలనే పదవ తరగతి పరీక్షలు రాసిన ఈ ఇద్దరు విద్యార్థులు పరీక్ష ఫలితాల విడుదల కోసం ఎదురుచూస్తున్న తరుణంలో ఈ దుర్ఘటన చవిచూడాల్సి వచ్చింది, వేసవి సెలవులు కావడంతో సరదాగా క్రికెట్ ఆడుకుంటామని చెప్పి వెళ్లిన విద్యార్థులు తిరిగి ఇంటికి రాకపోవడంతో ఇరువురు కుటుంబాలలో విషాద ఛాయలు చోటుచేసుకున్నాయి, ఇంట్లో పెద్దలకు క్రికెట్ అని చెప్పి ఈతకు వెళ్లిన తీరు చూస్తుంటే తల్లిదండ్రులు మృతదేహాలను చూడగానే వారి పరిస్థితి హృదయ విదారకంగా ఉంది, ఇరువురు తండ్రులు సుబ్బారావు, ముద్దు కృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, నీట మునిగిన మృతదేహాలను బయటకు తీసి శవ పంచాంగం నిర్వహించారు, పోస్టుమార్టం అనంతరం వారిద్దరు మృతదేహాలను రక్త బంధువులకు అప్పగించారు, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఇద్దరు సైబర్ నేరస్తులు అరెస్ట్

**బ్యాంకు అకౌంట్ నుండి రూ 11.49 లక్షలు**

**నిందితులు రంగారెడ్డి జిల్లా వాసులు**

**రియల్ ఎస్టేట్, వాటర్ ప్లాంట్, కేటుగాళ్లు**

**కేసులు చేదించడంలో ముఖ్య పాత్ర**

**ఖమ్మం సైబర్ క్రైమ్ డి.ఎస్.పి ఫణిందర్ వెల్లడి**

క్రైమ్ ఖమ్మం ఏప్రిల్ 17 ప్రభాత వార్త :



సైబర్ క్రైమ్ మోసాల బారిన పడి నిత్యం మోసపోతునే ఉన్నారు, అమాయకుల అకౌంట్ల నుండి డబ్బు కాజేస్తున్నారు, తాజాగా మరో ఇద్దరు కేటు గాళ్లు ఇలాంటి దురాగతానికి పాల్పడ్డారు,ఒక వ్యక్తి నీళ్ల వ్యాపారం చేసుకుంటూ ఈ ముసుగులో పట్టుబడ్డాడు, మరో వ్యక్తి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ ఈ దందాకు పాల్పడుతున్నాడు, ఇద్దరు నేరస్తులను గురువారం అరెస్ట్ చేసినట్లుఖమ్మం సైబర్ క్రైమ్ డిఎస్పి, సిహెచ్ వి ఆర్ ఫణిందరు తెలిపారు, రంగారెడ్డి జిల్లా కొజ్జా గూడెం గ్రామం శంకరపల్లి మండలం చెందిన వాటర్ ప్లాంట్ యజమాని పి మల్లేష్ గౌడ్, మరో రియల్ ఎస్టేట్ వ్యాపారి హనుమాన్ నగర్ శంకరపల్లి గ్రామం రంగారెడ్డి మండలానికి చెందిన జి రాజు వీరిద్దరు నిందితుల్ని అరెస్ట్ చేసినట్లు తెలిపారు, మల్లేష్ గౌడ్ రాజు మరి కొంతమంది ముద్దాయిలతో కలిసి బాధితుని అకౌంట్ నుండి అతనికి అతని కుటుంబ సభ్యులకు తెలియకుండా రూ 11,49000, లక్షలను దోచుకున్నారు అట్టి దోచుకున్న డబ్బులు వారి యొక్క అకౌంట్లకు పంపుకోవడం జరిగింది, సైబర్ క్రైమ్ పోలీసులు విచారణలో మల్లేష్ గౌడ్ బ్యాంక్ అకౌంట్ నకు బాధితుల డబ్బు జమైనట్లు రుజువు అయింది, మల్లేష్ అడ్రస్సులు తెలుసుకొని అతని ఈరోజు అరెస్టు చేయడంతో మరో వ్యక్తి గుట్టురటయింది, రాజు వీరితో పాటు కొంత ముద్దాయిలతో కలిసి నేరం చేశారని ఒప్పుకోవడంతో కోర్టు నందు హాజరుపరచడం జరిగింది,. ఈ విచారణలో మల్లేష్ గౌడ్ యొక్క అకౌంట్ మీద మరో కేసు రాజు మీద నాలుగు కేసులు నేషనల్ సైబర్ క్రైమ్ ఫోటో నందు నమోదు అయినట్లు పేర్కొన్నారు, నమ్మదగిన సమాచారం మేరకు ఈ కేసును ఛేదించడానికి సైబర్ క్రైమ్ ఖమ్మం పోలీసులు అహర్నిశలు శ్రమించి సాక్షదారులను సేకరించి కేసు ప్రాపర్టీని సీజ్ చేశారు , వీరిద్దరిని రంగారెడ్డి జిల్లాలో అరెస్టు చేసి ఖమ్మం తీసుకువచ్చి సైబర్ కోర్టు నందు హాజరపరిచారు,. కేసును ఛేదించడంలో ముఖ్యపాత్ర వహించిన అధికారులు ఖమ్మం డిఎస్పి ఫణిందర్ పర్యవేక్షణలో సబ్ ఇన్స్పెక్టర్లు జి రంజిత్ కుమార్ ,వై వి కృష్ణారావు కానిస్టేబుల్ లో టి కిషన్ రావు ,ఎం నాగేశ్వరావు ,సిబ్బందిని ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు అభినందించారు

# ఆశ్రమ పాఠశాల విద్యార్థిని సెల్ఫీ వీడియోపై తహసిల్దార్, సీఐ విచారణ

**-రామచంద్రునిపేట ఆశ్రమ పాఠశాల, విద్యార్థినిని విచారించి తగు సూచనలు అందించిన అధికారులు**

**-సంఘటనపై విచారణ చేపట్టిన ట్రైబల్ వెల్ఫేర్ డీడీ మణెమ్మ**



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మండల పరిధిలోని రామచంద్రునిపేట గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న ఒక విద్యార్థిని సెల్ఫీ వీడియో విడుదల చేస్తూ ఆశ్రమ పాఠశాల హెచ్ఎంపై పలు ఆరోపణలు చేసిన సంఘటన మండలంలో దుమారం రేపింది. దీనిపై దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్, సీఐ బొడ్డు అశోక్‌బాబులు గురువారం రామచంద్రునిపేట ఆశ్రమ పాఠశాలను సందర్శించి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం సిబ్బందితో విద్యార్థినిని విడుదల చేసిన సెల్ఫీ వీడియోపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యార్థిని స్వగ్రామం పాతనారాయణరావుపేట గ్రామం వెళ్ళి విద్యార్థి తల్లిదండ్రులు, ఆ విద్యార్థితో మాట్లాడారు. ఆశ్రమ పాఠశాలలో ఏమైనా ఇబ్బందులు తలెత్తుతే వ్రాత పూర్వకంగా మండల అధికారులకు తెలియజేయాలని సూచించారు. అలాగే పాఠశాలలోని విద్యార్థుల మధ్య ఐక్యమత్యాన్ని పెంచి విద్యపై దృష్టి సారించేలా చర్యలు చేపట్టాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. ఇలాంటివి పునరావృత్తం కాకుండా చూడాలని పాఠశాల సిబ్బందికి అధికారులు తెలిపారు. అలాగే ఈ విషయమై భద్రాచలం ఐటిడిఏ డిడి మణెమ్మ విచారణ చేపట్టారు. నివేదికను ఐటిడిఏ అధికారులకు అందజేయనున్నారు.



## ఆశ్రమ పాఠశాల హెచ్ఎంను సస్పెండ్ చేయాలి

**-టీఏజీఎస్, ఏఎస్పీ, పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ డిమాండ్**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



రామచంద్రునిపేట ఆశ్రమ పాఠశాలలో హెచ్ఎం కులవివక్షత చూపిస్తూ విద్యార్థినిలను ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు పాఠశాలలో చదువుతున్న ఒక విద్యార్థిని సెల్ఫీ వీడియో విడుదల చేసిన సందర్భంగా ఉన్నతాధికారులు విచారణ చేపట్టి పాఠశాల హెచ్ఎంను సస్పెండ్ చేయాలని టీఏజీఎస్, ఏఎస్పీ, పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఆశ్రమ పాఠశాల, విద్యార్థి స్వగ్రామం వెళ్ళి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ... వీడియోను అందరికి తెలియజేయాలని చేసినట్లు విద్యార్థిని చెప్పిందని, కులం పేరుతో ఇబ్బంది పెడుతున్న హెచ్ఎంపై చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎం.శివప్రశాంత్, టీఏజీఎస్ జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య, ఏఎస్పీ నాయకుడు మల్లుదొర, ఎస్ఎఫ్ఐ నాయకుడు సంద్ర ఉపేందర్, ఆదివాసీ నాయకులు కోరం బుర్రయ్య, దండుగుల రాంచరణ్, దాసరి సాయన్న, రేసు ఆదినారాయణమూర్తి, నాగయ్య, విద్యార్థిని తల్లిదండ్రులు సురేష్, పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యంతోనే నాసిరకం నిర్మాణం

**ములకలపల్లి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:**



సీతారామ ప్రాజెక్ట్‌లో అధికారుల నిర్లక్ష్య వైఖరితోనే నాసిరకం నిర్మాణం జరిగిదని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం మండలంలోని మాదారంలో సీతారామప్రాజెక్టును సందర్శించి ద్వంసం అయిన నిర్మాణ దగ్గర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వేలకోట్లు వెచ్చించి రెండు జిల్లాల సాగునీటి అవసరాలు తీర్చడానికి గత ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా నిర్మించిన సీతారామ ఎత్తిపోతుల పథకంలో అధికారుల నిర్లక్ష్యం వలన నిర్మాణం కాకమునుపే కూలిపోయే పరిస్థితి వచ్చిందని అన్నారు. దశాబ్దాలు పటిష్టంగా ఉండాల్సిన ప్రాజెక్ట్ అధికారుల ముందుచూపు లేకుండా నిర్మాణం చేపించడం వలన ఈ రోజు ఈ దుస్థితి వచ్చిందని సమగ్రంగా నేలను పరిశీలించి దానికి అనుగుణంగా నాణ్యత ప్రమాణాలు పాటించి కట్టడం లేదని అన్నారు. ఇంత డొల్లతనం కనిపిస్తున్నా, కాలువల నిర్మాణాలు పూర్తి కాకపోయినా హడావడిగా ముఖ్యమంత్రిని తీసుకువచ్చి ప్రారంభోత్సవం చేయించి చేతులు దులుపుకున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రభుత ్వం స్పందించి దెబ్బతిన్న కాలువలు మరమ్మత్తులు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు అన్నవరపు కనకయ్య, రేపాకుల శ్రీనివాస్, ముదిగొండ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల ల్లో విద్యార్థుల నమోదు పెంచండి

**- మండల విద్యాశాఖ అధికారి వై.ప్రభాకర్**

**మధిర ఏప్రిల్ 17 ప్రభాతవార్త :**



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకు కృషి చేయాల్సి న అవసరం ఉన్నదని ఎంఈఓ వై ప్రభాకర్ అన్నారు. గురువారం మాటూరు ఉన్నత పాఠశాల లో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సిహెచ్ .శ్రీహరి ఆధ్వర్యంలో పాఠశాల సముదాయ సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ వై.ప్రభాకర్ మాట్లాడుతూ, ఇప్పటి నుండే బడిబాట నిర్వహించి , పాఠశాలల్లో విద్యార్థుల నమోదు గణనీయంగా పెంచాలని,ఆ దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా బోధనలో నూతన పద్ధతులను అవలంబించాలని, బోధనాభ్యసన సామాగ్రి తో బోధన సులువు అవుతుందని అన్నారు.ఈ సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సిహెచ్ శ్రీహరి చొరవతో, కాంప్లెక్స్ నిధులు నుండి ప్రతి పాఠశాల కు రూ. 2500 విలువ గల బోధనాభ్యసన సామాగ్రి ని కొనుగోలు చేసి,మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ చేతులు మీదుగా కాంప్లెక్స్ పరిధిలో ని హెచ్ఎంల సమక్షంలో తొమ్మిది పాఠశాలలకు పంపిణీ చేశారు.

## నేరాలు-దారుణాలు

## వ్యక్తిపై కేసు నమోదు

**దమ్మపేట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:**

లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తిపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో గురువారం కేసు నమోదు అయింది. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని వడ్లగూడెం గ్రామానికి చెందిన వివాహితను అదే గ్రామానికి చెందిన జోనుబోయిన నరేష్ బాధితురాలు స్నానం చేస్తున్నప్పుడు ఇంట్లోచొరబడి ఆమెను లైంగిక కోరిక తీర్చమని బలవంతం పెట్టాడు. దీంతో ఆమె తిరస్కరించగా చంపేస్తానని బెదరించడంతో అతని నుండి తప్పించుకొని స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీస్‌లు అతనిపై కేసు నమోదు చేశారు.

## రోడ్డు నిర్మాణం కోసం రోడ్డెక్కిన గ్రామస్థులు



**పెనుబల్లి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**

మండల పరిధిలోని లంకాసాగర్ గ్రామస్థులు రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలంటూ లంకాసాగర్ క్రాస్ రోడ్డు వద్ద గురువారం రోడ్డుపై బైఠాయించారు. లంకాసాగర్ క్రాస్ రోడ్ నుంచి లంకాసాగర్ వరకు లంకాసాగర్ నుండి ముత్తగూడెం వరకు సంవత్సరాల తరబడి నిర్మాణంలో ఉన్న రోడ్లను వెంటనే పూర్తి చేయాలంటూ అఖిలపక్ష పార్టీల సహకారంతో లంకాసాగర్ గ్రామస్థులు లంకాసాగర్ క్రాస్ రోడ్ వద్ద ధర్నాకు దిగారు. గత రెండు సంవత్సరాల క్రితం లంకాసాగర్ క్రాస్ రోడ్ నుంచి లంకాసాగర్‌కు వెళ్ళే సింగిల్ రోడ్‌కు తిరిగి తారు వేసేందుకు పనులు మొదలుపెట్టిన కాంట్రాక్టర్ గత ప్రభుత్వంలో కొంత వరకు పనులు చేసి బిల్లు కోసం వేచి చూడటంతో సాధారణ ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికలు ఒకదాని తరువాత మరొక ఎన్నికలు రావడం, బిల్లులు మంజూరు కాకపోవడంతో నాటి నుండి పనులు పూర్తి కాలేదు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో లంకాసాగర్ క్రాస్ రోడ్ నుంచి లంకాసాగర్ వరకు రోడ్డు వెడల్పు చేసేందుకు తిరిగి మంజూరు తెచ్చుకున్నారు. కానీ నేటి వరకు అట్టి నిర్మాణం పూర్తి కాకపోవడంతో లంకాసాగర్, సూరయ్య బంజర్ తండా, సూరయ్య బంజర్, కోండ్రుపాడు, అగ్రహారం, కారాయిగూడెం, వేంసూరు మండలానికి వెళ్ళే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సగం నిర్మాణం పూర్తి చేసి మధ్యలో పనులు నిలిపివేయడంతో విపరీతమైన దుమ్ము, ధూళితో లంకాసాగర్ గ్రామంలోని ఇళ్ళలోని ప్రజలు అనేక శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతున్నారు. అనేక మంది ద్విచక్ర వాహనదారులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ రోడ్‌లోనే అనేక రైస్‌మిల్లులు ఉండటంతో రైస్‌మిల్లులకు నిత్యం వందలాది లారీలు వచ్చి వెళుతుండటంతో ఈ దారిలో ద్విచక్ర వాహనదారులు, ఆటోల్లో తిరిగే వాళ్ళు నరకయాతన అనుభవిస్తున్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాల, పాఠశాల, లంకాసాగర్ ప్రాజెక్ట్.. ఇలా ప్రాధాన్యత ఉన్న విద్య, వైద్యం అందించే సంస్థలున్నప్పటికీ ఈ రోడ్డు నిర్మాణం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇకనైనా మొద్దు నిద్ర వీడి లంకాసాగర్ క్రాస్ రోడ్ నుండి లంకాసాగర్ వరకు వెళ్ళే రోడ్డు నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయకపోతే అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్షకు దిగడానికి సైతం వెనకాడబోమని గ్రామస్థులు, అఖిలపక్షం నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు చలమాల విఠల్, కండే సత్యం, తడికమళ్ళ చిరంజీవి, బిజేపి మండల పార్టీ అధ్యక్షులు బొర్రా నరసింహారావు, బిజేపి నాయకులు పడిగల మధు, సత్యనారాయణరెడ్డి, కొనకళ్ళ వెంకటస్వామి, సిపిఐ ఎంఎల్ నాయకులు కాటిని శ్రీనివాసరావు, లంకాసాగర్ గ్రామమాజీ సర్పంచ్ మందడపు అశోక్‌కుమార్, తేళ్ళ శ్రీనివాసరావు, నీలపాల వెంకటేశ్వరరావు, కొల్లి గోపాలరావు, మెరుగు సుధాకర్, షేక్ సాజిద్, ఆళ్ళ భాస్కరరావు, గొల్లమండల కొండా, కండే వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నోటు పుస్తకాలను సద్వినియోగించుకోవాలి

### -ఎంఈవో టీ.రమ



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ సారథ్యంలో ఐటీసీ సారపాక సహకారంతో 3,4,5 తరగతుల విద్యార్థులకు ప్రతి ఒక్కరికి రెండు చొప్పున నోటు పుస్తకాలను పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మండల విద్యాశాఖ అధికారి టీ. రమ, ఐటీసీ ఛీఫ్ మేనేజర్ చంగల్ రావుల చేతులమీదుగా గురువారం అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ... జిల్లా కలెక్టర్ విద్యార్థులపై అత్యంత శ్రద్ధతో ఐ టి సి వారి సహకారంతో పాఠశాలలకు పంపిణీ చేస్తున్న ఈ నోటు పుస్తకాలను విద్యార్థులు వేసవి సెలవులలో చేతి రాతను మెరుగుపరుచు కునేందుకు ఉపయోగించుకోవాలని సూచించారు. తెలుగు, ఆంగ్లము చేతిరాతను విద్యార్థులు అభివృద్ధి పరుచుకోవాలని విద్యార్థులు ఆ నోటు పుస్తకాలను సద్వినియోగపరచుకోవడానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సహకరించాలని సూచించారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు వేసవి సెలవుల్లో నోటు పుస్తకాలను పూర్తిచేసే విధంగా పర్యవేక్షణ నిర్వహించాలని కోరారు. అనంతరం ఐటీసీ ఛీఫ్ మేనేజర్ మాట్లాడుతూ ... జిల్లా కలెక్టర్ యొక్క ఆదేశానుసారం ఈ మంచి కార్యక్రమాన్ని తలపెట్టామని విద్యార్థులలో రాతపూర్వక నైపుణ్యాలు పెంచడం కోసం ఈ నోట్ బుక్స్ వినియోగించుకోవాలని ప్రధానోపాధ్యాయులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల వనరుల కేంద్రం సిబ్బంది హాజరయ్యారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యాలయం వద్ద చలివేంద్రం ప్రారంభం



చర్ల, ప్రభాతవార్త : చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో గురువారం భద్రాచలం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై మండల కార్యాలయంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దొడ్డి తాతారావు మాట్లాడుతూ .. ఎండలు తీవ్రంగా ఉండడంతో ఆదివారం సంతకు వచ్చే ప్రజలకు నీళ్ల కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారని, పార్టీ నాయకులతో చర్చించి రూ.22 వేలు పెట్టి స్టీల్ ఫ్రిజ్ ఏర్పాటు చేశామని తెలిపారు. అనంతరం చర్ల పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశంలో రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ.. ఈనెల 27న వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని చర్ల మండలం లోని ప్రతి గ్రామంలో పార్టీ జెండాను ఎగురవేయాలని అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు సోయం రాజారావు, మాజీ ఎంపీపీ కోదండరామయ్య, పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షులు గోరింట్ల వెంకటేశ్వరరావు, మహిళా ఉపాధ్యక్షురాలు కుప్పాల సౌజన్య, పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, పోలిన రామచంద్రరావు, సీతాపతి రాజు, దినసరపు భాస్కర్ రెడ్డి, సూర్యనారాయణ రాజు, గొర్ల రాజబాబు, పంజా రాజు, తడికల బుల్లెబ్బాయి, కోరం నాగేంద్ర, పొడియం మురళి, కారం కన్నారావు, రాట్నాల శ్రీరామ్మూర్తి, తెల్లం లక్ష్మీనారాయణ, అంబోజి సతీష్, సంతపూరి సతీష్, గాదంశెట్టి కిషోర్, పాగా రాంప్రసాద్, వేల్పుల సమ్మయ్య, కుకడపు సాయి, ఆర్ఎంపి రాజు, ఎడ్ల రామదాసు, మేడి నరసింహారావు ,వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలం వచ్చే లోపు కరకట్ట, నేషనల్‌హైవే పనులు పూర్తిచేయాలి

### -సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే డా.తెల్లం సమీక్షా సమావేశం



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కునవరం రోడ్‌లో నూతన కరకట్ట పనులు మరియు నేషనల్ హైవే కి సంబంధించిన ఇరిగేషన్ డిపార్ట్మెంట్, మిషన్ భగీరథ, పంచాయతీ రాజ్, నేషనల్ హైవే కి సంబంధించిన అధికారులతో ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు ఆర్డీవో దామోదర్‌రావుతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఎమ్మెల్యేకు కరకట్ట మరియు నేషనల్ హైవేకి సంబంధించిన ప్లానింగ్‌ను అధికారులు వివరించారు. ఈ వర్షాకాలం మొదలయ్యేలోపు పనులు పూర్తి చేసి వరద నీరు ఇళ్లల్లోకి రాకుండా ఉండేలా ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ట్రైబల్ మ్యూజియంకు పెరుగుతున్న పర్యాటకుల తాకిడి

### -ఐటిడిఏ పీవో బి.రాహుల్



భద్రాచలం, ప్రభాతవార్త : ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంకు పర్యాటకుల తాకిడి ఎక్కువవుతున్నదని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. గురువారం రాత్రి ఆయన మ్యూజియం సందర్శనకు పర్యాటకులు వస్తున్న వివరాలను సంబంధిత మ్యూజియం నిర్వాహకులను ఫోన్ ద్వారా తెలుసుకున్నారు. చిన్నపిల్లల నుండి పెద్దల వరకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ముఖ్యంగా మంచినీరు అందుబాటులో ఉంచాలని, మ్యూజియం చుట్టూ విద్యుత్ దీపాలతో అలంకరించినందున పిల్లలు విద్యుత్ దీపాలను ముట్టకుండా చూడాలని, తినుబండారాలు ఏర్పాటు చేసిన స్టాల్స్ వద్ద శుభ్రంగా ఉంచాలని నిర్వాహకులకు తెలియజేశారు. పాఠశాల పిల్లలకు మినిమం ఛార్జీతో ప్యాకేజీ ఏర్పాటు చేసినందున పిల్లలను వరుస క్రమంలో మ్యూజియంలోకి వెళ్లే విధంగా చూడాలని, గిరిజన కల్చర్ కు సంబంధించిన అన్ని వివరాలు పిల్లలకు తెలియజేయాలని అలాగే క్రీడా స్థలంలో ఆటలు ఆడుకునే పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, గురువారం గిరిజన సంక్షేమ శాఖ పాఠశాల నుండి వచ్చిన విద్యార్థిని విద్యార్థుల పట్ల సంబంధిత ఉపాధ్యాయులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని మ్యూజియమును సందర్శించడం అయిపోగానే సురక్షితంగా వారి పాఠశాలలకు తీసుకొని వెళ్లాలని ఆయన అన్నారు.



## ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ట్వినింగ్ స్కూల్ ప్రోగ్రాం



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : మండల విద్యాశాఖ అధికారి సున్నం సమ్మయ్య ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో చేరే విద్యార్థులకు దగ్గరలోని ఉన్నత పాఠశాలలకు వెళ్ళి ఉన్నత పాఠశాలలోని ప్రయోగశాల, గ్రంధాలయం, క్రీడా స్థలాలు, ప్రధానోపాధ్యాయుని గది, తరగతులను పరిశీలించజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ .. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు సాంస్కృతిక మార్పిడి, పరస్పర విద్య, జాతీయ నైపుణ్యాలు, జాతీయ సమైక్యత స్ఫూర్తి మొదలగు అంశాలు అవగతం అవుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు, ఏ.వి.రామారావు, వి.నరసింహారావు, ఏ.జే.ప్రభాకర్, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నాగలక్ష్మి, ప్రేమ్‌సాగర్, నాగేశ్వరరావు, నిశ్చల్‌కుమార్, హేనుమంతరావు, సుజాత, అనురాధ పాల్గొన్నారు.

## చదివితే ప్రభుత్వ పాఠశాలలోనే చదవాలి

### -అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ రత్న కుమారి




దుమ్ముగూడెం, ప్రభాతవార్త : చదివితే ప్రభుత్వ పాఠశాలలోనే చదవాలి.. వేసుకుంటే ప్రభుత్వం ఇచ్చే యూనిఫాంలో వేసుకోవాలని అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ రత్నకుమారి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తొలిసారిగా పాఠశాలలో నిర్వహించిన ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్ లో భాగంగా గురువారం దుమ్ముగూడెం మండలం నర్సాపురం గ్రామంలోని సూదిరెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావు అధ్యక్షతన కాంప్లెక్స్ పరిధిలోని వివిధ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులు కాంప్లెక్స్ హైస్కూల్‌ను సందర్శించారు. హై స్కూల్ లోఉన్న సైన్స్ ల్యాబ్, గ్రంధాలయం, డిజిటల్ తరగతుల గదులు, ఆటస్థలం మొదలగు వసతులు, సౌకర్యాలను విద్యార్థులకు చూపిస్తూ, హై స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావు మాట్లాడుతూ .. పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చదవటం వలన వారి సమగ్ర అభివృద్ధికి ఏ విధంగా తోడ్పడుతుందో వివరించారు. ఈ కార్యక్రమంలో మోటివేషనల్ స్పీకర్స్ చుక్కా శ్రీనివాసరావు, పి.వి.రమణ, కె. బొర్రయ్య, పలు ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## నిరుపేదలందరూ సన్నబియ్యంతో భోజనం చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

### -రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య



భద్రాచలం, ప్రభాతవార్త :: రాష్ట్రంలోని ప్రతి నిరుపేదలందరూ సన్నబియ్యంతో అన్నం తినాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య అన్నారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం పంపిణీని ప్రారంభించిన నేపథ్యంలో గురువారంభద్రాచలం పట్టణం ఎంపీ కాలనీ సన్నబియ్యం లబ్ధిదారుడు కొండా సతీష్ ఇంట్లో జిల్లాలోని ఎస్సీ సెల్ యూత్ కాంగ్రెస్ కిసాన్ సెల్ మరియు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తో కలిసి సహపంక్తి భోజనంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పొదెం వీరయ్య మాట్లాడుతూ ... సన్నబియ్యం ఎలా ఉన్నాయంటూ కుటుంబ సభ్యులను వివరాలు అడిగారు.దొడ్డు బియ్యం పంపిణీ చేసినపుడు అసలు వాటిని తీసుకునేందుకే ఆసక్తి చూపేవాళ్లం కాదని చెప్పిన సతీష్ కుటుంబ సభ్యులు, ఇప్పుడు సన్నబియ్యం ఇవ్వడంతో కుటుంబానికి ఉపయోగంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. 200 యూనిట్స్ వరకు ఉచిత కరెంట్, రూ.500 గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు అందుతున్నాయా అని సంక్షేమ పథకాల గురించి పొదెం వీరయ్య వారి నుంచి ఆరా తీశారు. ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం వల్ల తమకు ఎంతో ఉపయోగపడుతుందని కొండా సతీష్ కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా.తెల్లం



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : ఇటీవల అనారోగ్యంకు గురై చికిత్స పొందిన పోలిశెట్టి వికాస్‌కు భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్‌కు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అప్లై చేయగా రూ.44,000ల చెక్కు మంజూరైంది. కాగా గురువారం అట్టి చెక్కును స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా వికాస్‌కు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్యారంటీలో ఫ్రీ కరెంటు తప్ప ఏది పూర్తిగా అమలు కావడం లేదు

### -సిపిఎం మండల కార్యదర్శి కారం పుల్లయ్య



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలం పావులూరిపేట గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై ఇంటింటి సర్వే చేపట్టారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ .. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆరుగ్యారంటీలో ఫ్రీ కరెంట్ ఒక్కటి మాత్రమే అమలవుతుందని మిగతా ఐదు గ్యారంటీలు పూర్తిగా అమలు కావడం లేదని,అంతేకాకుండా ఈ గ్రామంలో డ్రైనేజ్ ఉంది కానీ తూములు వెయ్యలేదని, వెంటనే తూములు వేసే విధంగా ప్రభుత్వ అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. రైతు భరోసా,ఇందిరమ్మ కాలనీలు కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు, సమస్య చాలా తీవ్రంగా ఉందని వెంటనే హామీలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తులసమ్మ చెరువు మరమతులకు వెంటనే నిధులు విడుదల చేయాలని, ఫారెస్ట్ క్లియరెన్స్ కూడా ఇవ్వాలని సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని ఇక్కడ ఆదివాసి రైతులకు సాగునీరు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. త్రీఫేస్ కరెంటు సమస్యను కూడా పరిష్కారం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సిపిఎం మండల కమిటీ సభ్యులు సరియం ప్రసాద్, శాఖ కార్యదర్శి ముడివి అర్జున్, సొసైటీ డైరెక్టర్ ఉబ్బా భద్రయ్య, రాజులు, సరియం సీతారామయ్య, రాజ్ కుమార్, వెంకటస్వామి, రాజు, ఉబ్బా భద్రమ్మ, లక్ష్మి సోంది ఈశ్వరమ్మ ,పాయం వెంకటమ్మ, చిలకమ్మ ,చంటి ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్ ఎదుట ధర్నా

### - డీపీవో కార్యాలయంలో వినతి

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 17 – ప్రభాతవార్త:

గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీ యు సీ ఐ)జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే యాకూబ్ షావలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డిపిఓ కార్యాలయ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పంచాయతీ కార్మికులకు ఉరితాడుగా ఉన్న మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని. జీవో నెంబర్ 60 ప్రకారం గ్రామ పంచాయితీ వర్కర్లకు జీతాలు






పెంచాలని, మల్టీ పర్పస్ జీవో 51రద్దు చేసి,గ్రామ పంచాయితీ లో పనిచేసే ప్రతి కార్మికునికి ఈఎస్ఐ, గ్రాట్యూటీ , 10 లక్షల ఇన్సూరెన్స్ చట్టాలను కచ్చితంగా అమలు చేయాలని, సాధారణ మరణానికి 5 లక్షలు ఇవ్వాలని. గ్రామపంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, ప్రతి నెల ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా గ్రామపంచాయతీ కార్మికులకు కూడా నెల నెలా వేతనాలు వ్యక్తిగత అకౌంట్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా కార్యదర్శి ఎదులపురం గోపాలరావు, సహాయ కార్యదర్శి నూప భాస్కర్ జిల్లా నాయకులు మల్లెల వెంకటేశ్వర్లు, వేముల గురునాథం, , వేల్పుల రమేష్ ,మల్సూర్ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ లక్ష్మణ్, సహాయ కార్యదర్శి నీలం భాస్కర్, కోశాధికారి బానోత్ ధనవంతురావ్, సుమన్, రామ్ చందు, మంచ్యా, రాజయ్య, రాము, సేవియా, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడులు కార్మిక హక్కులకు ఉరితాళ్ళు..

### - అమలును అడ్డుకునేందుకే మే 20న సార్వత్రిక సమ్మె..

### - సమ్మె సన్నాహక సదస్సులో కార్మిక సంఘాల నేతలు..

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 17 – ప్రభాతవార్త:

కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడులు కార్మిక హక్కులకు ఉరితాళ్ళువంటివని వాటి అమలును అడ్డుకునేందుకే మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు జాతీయ కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని ఈ సమ్మెను జిల్లా వ్యాప్తంగా అన్ని రంగాలలో విజయవంతం చేయాలని ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎ. జలీల్, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సింగు నరసింహారావు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, టి యు సి ఐ రాష్ట్ర కార్యదర్శి సూర్యం, ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి ఐ కృష్ణ, హెచ్ఎంఎస్ కొత్తగూడెం ఎరియాఉపాధ్యక్షులు ఆంజనేయులు, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు ఎస్ శంకర్ రెడ్డి పిలుపునిచ్చారు. సార్వత్రిక సమ్మె జయప్రదం కోసం సిఐటియు జిల్లా కార్యాలయంలో సమ్మె సన్నాహక జిల్లా సదస్సు జరిగింది. ఈ సదస్సులో కార్మిక సంఘాల నాయకులు మాట్లాడారు. పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను లేబర్ కోడుల అమలు ద్వారా కేంద్ర బిజెపి ప్రభుత్వం బలహీనపరుస్తుందని విమర్శించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టాలలో కార్మికులకు అనుకూలంగా ఉన్న అనేక అంశాలను నూతనంగా తెచ్చిన లేబర్ కోడుల్లో కేంద్ర ప్రభుత్వం తొలగించిందని పేర్కొన్నారు. శ్రమ దోపిడీని తీవ్రతరం చేయడం, యాజమాన్యాలకు లాభాలు సమకూర్చి పెట్టడం, కార్మిక హక్కులను బలహీనపరచటమే లేబర్ కోడుల సారాంశంగా ఉందని కార్మిక సంఘాల నేతలు విమర్శించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెరగటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో విడుదల చేసిన ఆర్థిక నివేదిక ప్రకారం దేశంలో కార్మికుల యొక్క నిజ వేతనాలు తగ్గిపోయాయని, ప్రజల కొనుగోలు శక్తి గణనీయంగా పడిపోయిందని నివేదిక తేట తెల్లం చేసిందని




తెలిపారు. వేతన భద్రత, ఉద్యోగ భద్రత ,సామాజిక భద్రత కోసం సార్వత్రిక సమ్మెను కార్మిక వర్గం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కనీస వేతనం 26,000 అమలు చేయాలని ,అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, స్కీం వర్కర్లను ఉద్యోగులుగా గుర్తించాలని నేతలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలని, నిత్యావసర సరుకుల ధరలను అదుపు చేయాలని, కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ సదస్సుకు సిఐటియు జిల్లా అధ్యక్షులు కె. బ్రహ్మచారి ,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జమలయ్య, ఐ ఎన్ టి యు సి జిల్లా నాయకులు నాగభూషణం, టియుసిఐ జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు సారంగపాణి, హెచ్ఎంఎస్ నాయకులు జి.రమేష్ అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఈ సదస్సులో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి మధు, రాష్ట్ర నాయకులు మందా నరసింహారావు, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు వీరాస్వామి, ఐ ఎన్ టి యు సి నాయకులు, త్యాగరాజు ,టి యు సి ఐ జిల్లా కార్యదర్శి యాకూబ్ షావలి ,ఐ ఎఫ్ టి యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎండి రాసుద్దీన్ ,బి ఆర్ టి యు నాయకులుశ్రీనివాస్, ఏఐటీయూసీ నాయకులు మల్లికార్జున్ ,సిఐటియు నాయకులు జి పద్మ ,డి వీరన్న నబి ,విజయగిరి శ్రీనివాస్ ,కే సత్య, దొడ్డ రవి ,భూక్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం రీజియన్ పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో జీఎం కవితా నాయుడు సమీక్ష

కొత్తగూడెం, ఏప్రిల్ 17 – ప్రభాతవార్త:

సింగరేణి సంస్థ సి అండ్ ఎండి ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తముగా 11 ఏరియాలలోని పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో నిర్వహించబోయే సమీక్షా సమావేశములలో భాగముగా గురువారం కొత్తగూడెం రీజియన్లోని కార్పొరేట్, కొత్తగూడెం, మణుగూరు, ఇల్లందు ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో గురువారం హెడ్డాఫీస్లోని హెచ్ఆర్డి కాన్ఫరెన్స్ హాల్లో జిఎం(పర్సనల్) కవితా నాయుడు సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం, మణుగూరు, ఇల్లందు, కార్పొరేట్ ఏరియాల వారిగా విధులకు గైర్హాజరు అవుతున్న ఉద్యోగులకు తీసుకునే క్రమశిక్షణాచర్యలపై, కాంట్రాక్టు కార్మికుల సమస్యలు, కోర్టు కేసులు, ఉద్యోగుల పదోన్నతులు, కారుణ్య నియామకాలు పదవీ విరమణ పొందే ఉద్యోగుల సిఎంపిఎఫ్, పెన్షన్ క్లెయిమ్, గ్రాట్యుటీ, సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డులు, ఏరియాల వారీగా గల క్వార్టర్స్ వివరాలు తదితర అంశాలపై ఆమె సమీక్షించారు. విధులకు గైర్హాజరు అయ్యే ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులతో కలసి కౌన్సెల్లింగ్ నిర్వహించాలని తద్వారా ఉద్యోగి రోజువారిగా విధులకు హాజరయ్యేలా చూడాలని, అలాగే వెల్ఫేర్ కి సంబంధించి ఎటువంటి ఫైల్స్ పెండింగ్ లో ఉంచకుండా త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏజిఎం(పర్సనల్) వెల్ఫేర్ జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం(పర్సనల్) ఐఆర్ వింగ్ కే.అజయ్




కుమార్, డిజిఎం(పర్సనల్) లు ఎస్.రమేశ్, ఎస్.వరప్రసాద్, ఎస్.వేంకటేశ్వర రావు, జి.వి.మోహన్ రావు, వైవిఎల్ వరప్రసాద్, బి.రాజగోపాల్ ముకుంద సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ సివివిఎస్ మూర్తి, ఎల్.తిరుపతి మరియు కార్పొరేట్, కొత్తగూడెం, మణుగూరు, ఇల్లందు ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## భూభారతితో భూ సమస్యలకు సత్వరమే పరిష్కారం...

### - భూభారతి చట్టం అవగాహన సదస్సులను సద్వినియోగం చేసుకోండి

### - యూత్ కాంగ్రెస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్

కొత్తగూడెం, ఏప్రిల్ 17 – ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన భూ భారతి–2025 చట్టంతో రైతుల భూముల హక్కులు భద్రంగా ఉంటాయని, రైతుల భూసమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందని యువజన కాంగ్రెస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ అన్నారు. భూభారతి చట్టం ద్వారా న్యాయ సేవ సంస్థలు, ఇతర సంస్థలు, వ్యవస్థల ద్వారా పేదలకు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల వారికి, మహిళలకు ఉచిత న్యాయసహాయం, సలహాలు ఈ చట్టం ద్వారా అందించడం జరుగుతుందని, మ్యూటెషన్లు, జారీ చేసిన పాస్పుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీవో లేదా కలెక్టర్కు అప్పీలు చేసుకునేలా రెండు అంచెల అప్పీలు వ్యవస్థను తీసుకొచ్చిందన్న ఆయన భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలకు సత్వరమే పరిష్కారం లభిస్తుందని వివరించారు. ఎన్నో లోపాలకు ఆస్కారం ఇచ్చిన ధరణి స్థానంలో ఇందిరమ్మ ప్రభుత్వం భూభారతి ద్వారా భూమి హక్కుల రికార్డు, రికార్డులలో తప్పుడు సవరణకు అవకాశం కల్పించిందని, భూమి హక్కులు ఉండి రికార్డులో లేనివారు హక్కుల రికార్డులు నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టంలో అవకాశం ఉందన్నారు. 30 వ తారీకు వరకు జిల్లాలోని మండల కేంద్రాల్లో జరిగే భూ భారతి చట్టం 2025 అవగాహనా సదస్సును రైతులు సద్వినియోగం చేసుకోని ఏవైనా సందేహాలు ఉంటే అధికారులకు తెలిపి నివృత్తి చేసుకోవాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కలెక్టర్ జీతేష్ వి పాటిల్ లకు ధన్యవాదాలు తెలిపిన చీకటి కార్తీక్రైతుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా భూభారతి చట్టం తెచ్చి, గ్రామ పాలనాధికారులుగా 10,954 పోస్టులు మంజూరు చేసి గ్రామ స్థాయి నుండి రెవిన్యూ వ్యవస్థకు మళ్ళీ జీవం పోసిన సీఎం రేవంత్ రెడ్డి, రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లాలో భూభారతి చట్టంపై అవగాహనా సదస్సులు ఏర్పాటు చేసి రైతుల సందేహాలు నివృత్తి చేస్తున్న కలెక్టర్ జీతేష్ వి పాటిల్ కు యువజన కాంగ్రెస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ ధన్యవాదాలు తెలిపారు.

## న్యాయవాదులకు హెల్త్ కార్డులు జారీ చేయాలి

కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 17 – ప్రభాతవార్త:



2019 నుండి న్యాయవాదులుగా నమోదు అయినవారికి హెల్త్ కార్డులు జారీ చేయాలని, ప్రస్తుతం అమలులో ఉన్న హెల్త్ కార్డులలో వైద్య ఖర్చుల పరిధిని రూ.2 లక్షల నుండి రూ.5 లక్షల వరకు పెంచాలని కొత్తగూడెం బార్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ కోరారు. గురువారం తెలంగాణ రాష్ట్ర లా సెక్రటరీ తిరుపతిని కలిసి వినతి పత్రాన్ని అందించారు. హెల్త్ కార్డులతో పాటు అదనంగా యాక్సిడెంటల్ పాలసీ కింద రూ.10 లక్షల బీమా ప్రయోజనం కలిగిన పాలసీని ప్రవేశపెట్టాలని కోరారు. ఈ మేరకు లా సెక్రటరీ గారు సానుకూలంగా స్పందించారు.

# కేటీపీఎస్‌లో జాతీయ అగ్నిమాపక వారోత్సవాలు





పాల్వంచ టౌన్, ఏప్రిల్ 17 – ప్రభాతవార్త:

జాతీయ అగ్ని మాపక వారోత్స వాల్లో భాగంగా కేటీపీఎస్ 5,6 దశల సీఈ ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్స వాలు, అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. కేటీపీఎస్ 5,6 దశల ఫైర్, సేఫ్టీ విభాగాల పర్యవేక్షణలో గురువారం కార్మికులు, ఇంజనీర్లకు అగ్ని ప్రమాదాల నివారణపై డెమో నిర్వహించారు. ప్రస్తుత వేసవి కాలాన్ని పరిగణలోకి తీసుకొని కార్మికులు, ఇంజనీర్లు ఎంతో అప్రమత్తతో విధులు నిర్వహిస్తూ రక్షణ పరికరాలు ధరిస్తూ అగ్ని ప్రమాదాలు జరగకుండా చూసి సంస్థ ఆస్తులకు, కార్మికులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చూడాలని ఆదేశించారు. చాకచక్యంగా ఫైర్ డెమో నిర్వహించిన ఫైర్, సేఫ్టీ సిబ్బందిని ఆర్గనైజ్ చేసిన ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్, డీఈ సేఫ్టీ సమ్మయ్య, ఏడీఈలు నాగయ్య, శేషసాయి, ఏఈలు మహేశ్వరరావు, నాగరాజు, రజిత, సిబ్బందిని సీఈ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈలు ధర్మారావు, సత్యనారాయణ, సునీల్, సతీష్, చంద్రశేఖర్, కిరణ్, భాగం రాధాకృష్ణలు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో పుస్తకాలు, వేసవి క్రీడా శిక్షణ సామాగ్రి అందజేత

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 17 – ప్రభాతవార్త:



పాల్వంచ మండలంలో ఉన్న కిన్నెరసాని గురుకుల స్కూల్, కాలేజీ విద్యార్థులకు టేబుల్ బుక్స్, జనరల్ నాలెడ్జ్ బుక్స్, క్రీడలు మీద ఆసక్తి ఉన్న పిల్లలకు క్రీడలకు సంబంధించి ప్రోత్సహించే వాలీబాల్ క్రికెట్ తదితర కోచ్ తోటి సహ నైపుణ్యం ఉన్న కోచింగ్ కూడా పరిచయం చేశారు. కోచ్ రామదాసు అక్కడున్న కాలేజీ స్కూలు విద్యార్థులకు దాదాపు లక్ష రూపాయల క్రీడ సామగ్రి ఈ మూడు నెలల నుంచి అందించడం జరిగింది. వారికి ప్రావీణ్యం ఆటలలో ఉండే విధంగా పురమాయించడం జరిగినది. అందులో భాగంగా గురువారం ఉదయం ఏడు గంటల నుండి దాదాపు 500 మంది విద్యార్థులను కాలేజీ ప్రిన్సిపాల్ జి. రమేష్‌ని, హై స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్ శ్యామ్ కుమార్‌ని, అక్కడ ఉన్న అధ్యాపకులు అందరినీ కలిసి విద్యార్థులకు ఇవి అందించడం జరిగినది. తోకల రాందాస్ కేటీపీఎస్ ఏడి ఇంజనీర్‌గా పని చేస్తున్నటువంటి గొప్ప మనసున్న వ్యక్తి గురువారం నా ద్వారా వారు ఖర్చుల తోటి పిల్లలకు ఉపాధ్యాయులు చేతుల మీదుగా నా చేతుల మీదుగా అందించడం జరిగినది. అందులో భాగంగా వారి కాలేజీని పదవ తరగతి వరకు ఉన్న విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని క్రీడలు కూడా అవసరమని స్పోర్ట్స్ కాలేజీని తీసుకురావాలని వారి అభ్యర్థనను ఫోన్లో ఇద్దరు ప్రిన్సిపాల్ లు గౌరవ కొత్తగూడెం శాసనసభ్యులకు శ్రీ కోణంనేని సాంబశివరావు గారికి విన్నవించటం నా ద్వారా జరిగినది, అందుకు ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు గారు కచ్చితంగా ఇన్ని రోజులు ఇది నా దృష్టికి రాలేదు మీ ద్వారా ఇప్పుడు నా దృష్టికి వచ్చినందున వెంటనే మీ కాలేజీ అభివృద్ధికి స్కూల్ అభివృద్ధికి స్పోర్ట్స్ కాలేజీ గా తీర్చిదిద్దడానికి ఈ సంవత్సరం పూర్తి చేస్తానని సిబ్బందికి ఇద్దరు ప్రిన్సిపాల్ కి హామీ ఇవ్వడం జరిగినది, ఈ కార్యక్రమంలో 500 మంది పిల్లలు ఒక 15 మంది అధ్యాపకులు ఇద్దరు ప్రిన్సిపాల్ పాల్గొని ఇంత మంచి సహాయం చేసినందుకు నన్ను, (కనగాల అనంత రాములు) తోకల రాందాస్ గారిని శాలువాలతో అభినందించడం జరిగినది.

## పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 17 – ప్రభాతవార్త:



మండలంలోని కేశవాపురం – జగన్నాథపురం గ్రామంలో వెలిసిన కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మతల్లి ఆలయంలో గురువారం ఈవో రజినికుమారి ఆదేశాల మేరకు అమ్మవారికి 108 సువర్ణ పుష్పాలతో వైభవంగా సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన, తదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## రాజీవ్ యువవికాస్ దరఖాస్తులను పరిశీలించిన జడ్పీ సీఈవో

చండ్రుగొండ ప్రభాతవార్త:



చండ్రుగొండ లోని ఎంపీడీవో కార్యాలయాన్ని భద్రాద్రి కొత్తగూడెం జడ్పీ సీఈఓ నాగలక్ష్మి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా రాజీవ్ యువ వికాస్ పథకానికి సంబంధించి ఎన్ని దరఖాస్తులు వచ్చాయని దానికి సంబంధించిన జాబితా పరిశీలించారు. మండలంలో 14 పంచాయతీల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు ఎంతమంది ఉన్నారని ఎంపీడీవో బయ్యారపు అశోకుని అడిగి తెలుసుకున్నారు. మండలంలో 3250 మంది లబ్దిదారులు ఉన్నారని తెలిపారు. బెండలపాడు పంచాయతీలో రెండు విడతలుగా 303 ఇళ్లు మంజూరై నిర్మాణ దశలో ఉన్నాయన్నారు.

## భద్రాద్రి జిల్లాలో 12 మండలాల్లో 3,500 ఎకరాలు భూసేకరణ

### - ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ జే.కార్తీక్

చండ్రుగొండ ప్రభాతవార్త :

సీతారామ ప్రాజెక్టు ప్రధాన కాలువ నుంచి పంట కాలువల నిర్మాణానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 12 మండలాల్లో 3,500 ఎకరాల భూమి సేకరించాల్సి ఉందని ప్రాజెక్టు ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ జె కార్తిక్ అన్నారు. గురువారం చండ్రుగొండ మండలంలోని గానుగపాడు, పోకలగూడెం, రావికంపాడు, దామరచర్ల, తుంగారం, పంచాయతీల్లో జరిగిన గ్రామసభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ మార్కెట్ ధర కంటే నాలుగు రెట్లు ఇచ్చి భూములు తీసుకుంటారని ఆయన తెలిపారు. చండ్రుగొండ మండలంలోని ఎనిమిది పంచాయతీల నుంచి 547 ఎకరాల 7 కుంటలు భూమిని సేకరించాల్సి ఉంటుందన్నారు. రైతులకు ముందుగా సమాచారం ఇచ్చి రైతుల అభీష్టం మేరకు భూములు తీసుకుంటామన్నారు. రైతులకు ఎలాంటి అభ్యంతరాలు ఉన్న పరిగణలోకి తీసుకుంటామన్నారు. ఆయనతో పాటు ఇరిగేషన్ డీఈ వెంకటేశ్వరరావు, తహశీల్దార్ బి సంధ్యారాణి, ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శిలు, గ్రామస్తులు, పాల్గొన్నారు.






## సీతారామ ప్రాజెక్టు నిర్మాణ సంస్థపై చర్యలు తీసుకోవాలి...

### - బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పానిశెట్టి వెంకటేశ్వర్లు

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 17 – ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలంలో సీతారామ ప్రాజెక్టు కాలువ పై కట్టిన పాసేజ్ పిల్లర్ కూలిన ప్రదేశాన్ని బీజేపీ పార్టీ నాయకులు పరిశీలించారు. అనంతరం బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పానిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో నిర్మించిన సీతారామ ప్రాజెక్టు పూర్తి స్థాయి లో మొదలు కాకముందే పిల్లర్లు కూలుతున్నాయి రెండు ప్రధాన కాలువలకు గండ్లు పడుతున్నాయి అని అన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వం మొదట సుమారు రూ.6,700 కోట్ల రూపాయల వ్యయం తో ఈ సీతారామ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టిందని ఆ తరువాత ఈ ప్రాజెక్టు వ్యయం సుమారు రూ.13,500 వేల కోట్ల రూపాయలకు పెంచిందని ఇప్పుడు ఏకంగా రూ.19,800 కోట్ల రూపాయలకు ప్రతిపాదనలు ఈ ప్రభుత్వం సిద్ధం చేసిందని అన్నారు. ఈ సీతారామ ప్రాజెక్టు సుమారు 100 కిలోమీటర్ల పైన ఈ జిల్లా లో రెండు ప్రధాన కాలువలతో నిర్మాణం అయినదని 9 వేల క్యూసెక్కుల సామర్థం తో ఈ ప్రాజెక్టు కట్టినారని అన్నారు కానీ గత వర్ష కాలం లో వద్ద వర్షపు నీళ్లతో అంటే సుమారు 400 క్యూసెక్కుల నీటి ప్రవాహానికే పాల్వంచ మండలం బంధ్రుగొండ వద్ద మరియు చండ్రుగొండ వద్ద మరి కొన్ని చోట్ల ఈ రెండు కాలువలకు గండ్లు పడ్డాయని అన్నారు. అదే విధంగా కొద్ది పాటి ప్రవాహానికే సీతారామ ప్రాజెక్టు కాలువ పై ములకలపల్లి మండలం లో పుసుగూడెం మాదారం మధ్యలో కాలువపై కట్టిన పాసేజ్ బ్రిడ్జ్ పిల్లర్ కుప్పకూలి పోయిందని, ట్రయల్ రన్ చెయ్యగానే ఈ రెండు కాలువల సైడ్ కాంక్రేట్ పెచ్చులు పెచ్చులు గా ఊడిపోతుందని అన్నారు. ఈ ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టు నిర్మాణ సంస్థ తో ఎటువంటి సంబంధం లేకుంటే తక్షణమే ఈ నిర్మాణ సంస్థ చేసిన పనుల మీద పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన సంస్థ ను బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని బీజేపీ పార్టీ తరుపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో బీజేపీ ములకలపల్లి మండల అధ్యక్షులు గుగులోత్ శంకర్, పువ్వల వినయ, గంధం ప్రసాద్గౌడ్ , మాదారపు లక్ష్మణ్, మాలోత్ ప్రశాంత్, భట్టు నరేష్ , సాయి, అజ్మీరా రాము, కృష్ణ, సూర్యం, జాటోత్ రవి, భూక్యా సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఏఐకెఎస్ జాతీయ సమితి సభ్యుడిగా ముత్యాల ఎన్నిక

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 17 – ప్రభాతవార్త:



తమిళనాడు రాష్ట్రం నాగపట్నంలో జరుగుతున్న ఏఐకేఎస్ 30 వ జాతీయ మహాసభలలో జాతీయ సమితి సభ్యులుగా కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణానికి చెందిన రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ముత్యాల విశ్వనాథంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, 115 మందితో నూతన జాతీయ సమితిని ఈ జాతీయ మహాసభల్లో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనకు తెలంగాణ రాష్ట్రరైతు సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి సిపిఐ పాల్వంచ మండల పట్టణ సమితి హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# బిఎస్ఎన్ఎల్ సేవలను ప్రజల్లో అవగాహన కల్పించడానికి అడ్వైజరీ కమిటీ కీలక పాత్ర పోషించాలి

**- మండలంలో బిఎస్ఎన్ఎల్ సమస్యలను ప్రస్తావించిన టీఏసి సభ్యులు ఉమ్మినేని కృష్ణ**

**బోనకల్, ప్రభాతవార్త:**

భారత సంచార్ నిగమ్ లిమిటెడ్ (బిఎస్ఎన్ఎల్) రీజినల్ టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సమావేశం నల్లగొండ పానగల్ ఉన్న బీఎస్ఏన్ఎల్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ కార్యాలయంలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఎస్ఎన్ఎల్ సంస్థను బలోపేతం చేసి ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలన్నారు, ప్రైవేటు సంస్థలకు దీటుగా బిఎస్ఎన్ఎల్ సంస్థను అగ్రభాగాన నిలపాలని అధికారులకు సూచించారు, మారుమూల ఏజెన్సీ, కొండ ప్రాంతాల వారికి కూడా బిఎస్ఎన్ఎల్ సేవలను విస్తరించి, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనివ్వాలని పిలుపునిచ్చారు. అవసరమైన చోట కొత్త టవర్ల నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని అదేవిధంగా 2జి, 3జి, 4జి, 5జి సేవలను ప్రజల్లోకి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. బిఎస్ఎన్ఎల్ సంస్థను మరింత విస్తృతపరచటానికి ప్రజల్లో అవగాహన కల్పించడానికి అడ్వైజరీ కమిటీ సభ్యులు కీలక పాత్ర పోషించాలని కోరారు. అనంతరం బోనకల్ మండలం చెందిన టెలికం కమిటీ మెంబర్ ఉమ్మినేని కృష్ణ డిస్టిక్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ ముష్టికుంట్ల గ్రామానికి చెందిన వ్యక్తి కావడంతో



ఆయన దృష్టికి మండలంలో బిఎస్ఎన్ఎల్ సమస్యలను తీసుకువెళ్లారు, మండల వాసులకు బిఎస్ఎన్ఎల్ సేవలను అందించేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు, సానుకూలంగా స్పందించిన డీజిఎం త్వరలోనే మండలంలో బిఎస్ఎన్ఎల్ సేవలను వినియోగదారులకు అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు, ఖమ్మం జిల్లాకి సంబంధించిన టెలికామ్ అడ్వైజర్ కమిటీ సభ్యులను సమావేశంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యు వద్దిరాజు చంద్ర, ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ పాశ్యం వెంకటేశ్వర్లు, డిప్యూటీ జనరల్ మేనేజర్ గురువయ్య, అధికారులు రవి ప్రసాద్, మురళీ కుమార్ టీఏసీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఎస్ కె ఇమామ్ సాహెబ్, యసా వేంకటేశ్వర్లు, అమరవాది సత్యనారాయణ రెడ్డి, మచ్చా రామారావు, బానోత్ రంజిత్ నాయక్, పల్లెల రామ లక్ష్మయ్య, బడను కనకరాజు, పాల్గొన్నారు.




## నేషనల్ టాలెంట్ టెస్ట్‌లో భూక్య భవనిక విజయం..

**- అత్యున్నత స్థానానికి చేరాలంటే ఉన్నత విద్యను అభ్యసించాలి..**

**- భవనికను అభినందించిన మాజీ జడ్పిటిసి బానోతు కొండ**

**బోనకల్, ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని బోనకల్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ భూక్య జాలు మనవరాలు, భూక్య సైదా కృష్ణవేణి దంపతుల కుమార్తె భూక్యా భువనిక హైదరాబాద్ నగరంలోని అగ్రగామి విద్యాసంస్థల్లో ఒకటైన శ్రీ చైతన్య స్కూల్లో 3వ తరగతి చదువుతున్నది. ఐ.ఎన్.టి.ఎస్.ఓ (ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్) నిర్వహించిన లెవెల్ 2 ఎగ్జామ్ లో భూక్యా భువనిక మొదటి బహుమతిగా ట్యాబ్ ను గెలుచుకున్నది. ఐ.ఎన్.టి.ఎస్.ఓ అనేది పాఠశాల పిల్లలలో విద్యా పోటీని ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి, పోటీతత్వ స్ఫూర్తిని పెంపొందించడానికి సహాయపడే ఒక విద్యా సంస్థ. ఈ టాలెంట్ టెస్టు లో విద్యార్థుల యొక్క ఇంగ్లీష్, గణితం, సైన్స్ సాధారణ అవగాహనలో వారి నైపుణ్యాలను అంచనా వేస్తుంది. ఇంతటి ఉత్తమ ప్రతిభ కనబరిచిన భూక్యా భవనికను బోనకల్ మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ అభినందించారు. ఈ సందర్భంగా బానోతు కొండ మాట్లాడుతూ... విద్యార్థులు అత్యున్నత స్థానానికి చేరాలంటే ఉన్నత విద్యను అభ్యసించాలనీ అన్నారు. బోనకల్ గ్రామానికి చెందిన గిరిజన బిడ్డ భవనిక వివిధ పరీక్షల లో మెరుగైన ఫలితాలు సాధించడం చాలా సంతోషాన్ని కలిగించిందని కొండ అభిప్రాయపడ్డారు. విద్యార్థులు ఎన్నో ఉత్తమమైన ఫలితాలు సాధించాలని కోరారు. నేటి విద్యార్థులే రేపటి పౌరులని, దేశ భవిష్యత్తు యువత చేతుల్లో మాత్రమే ఉంటుందని, ప్రతి విద్యార్థి చిన్నతనం నుండి మెరుగైన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తెలియజేశారు. తద్వారా వారి కుటుంబం ఆర్థికంగా బలపడటానికి చదువు కూడా కారణం అవుతుందని కొండ పేర్కొన్నారు. ఐ.ఎన్.టి.ఎస్.ఓ లో ఉత్తమ ప్రతిమను కనబరిచిన భూక్యా భువనికను ప్రిన్సిపాల్ సునీల తో పాటు ఏ.జి.ఎం శివరామకృష్ణ, ఆర్.ఐ పద్మజ, అకాడమిక్ కోఆర్డినేటర్, మురళీకృష్ణ, శ్రీ చైతన్య స్కూల్ సిబ్బంది అభినందించారు. ముందు ముందు భవనిక మరెన్నో ఉన్నత శిఖరాలు చేరుకొని, వారి కుటుంబ సభ్యులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ అన్నారు.



## సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిధి

**- చిన్నబీరవల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పంపిణీ**

**బోనకల్, ప్రభాతవార్త:**



బోనకల్ మండల పరిధిలో ని చిన్న బీరవల్లి గ్రామపంచాయతీ నందు బుంగ రామకృష్ణ తండ్రి శ్రీను ఇటీవల బైక్ యాక్సిడెంట్ లో చెయ్యికి సర్జరీ అయినందున వీరు సీఎం సహాయ నిధి కోసం కాంగ్రెస్ కమిటీ అభ్యర్థన మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ 17,500 మంజూరైనది అట్టి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును చిన్న బీరవల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో వారికి పంపిణీ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గత్తం బాలరాజు, గౌరవ అధ్యక్షుడు చంద్ర వెంకట్రావు, కార్యదర్శి బూసి శివాజీ, కోశాధికారి మర్సకట్ల సంజీవరావు, సహాయ కార్యదర్శి బుద్ధ భూపాల్, సభ్యులు దిరిపురపు సత్యనారాయణ, మసి బోయిన సైదులు, యూత్ కమిటీ సభ్యులు జి పున్నారావు, తోటమాల రవి, గుజ్జు సురేష్, కాంగ్రెస్ కార్యకర్తలు కొల్లి ఆనందం, మడిపల్లి కృపానందం, దిరుపురపు కోటయ్య, పాగి దేవసహాయం తదితరులు పాల్గొన్నారు.

## హిమోఫిలియాపై అవగాహన ర్యాలీ

**- పాల్గొన్న డీఎమ్‌హెచ్ఓ**

**మధిర ఏప్రిల్ 17 ప్రభాతవార్త:**



హిమోఫిలియా వ్యాధిపట్ల ప్రజలు అవగాహనతో పాటు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉన్నదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా. కళావతి భాయ్ అన్నారు. ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ఈ వ్యాధిపై నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమంలో భాగంగా ఆమె మధిరలో ప్రభుత్వ హాస్పిటల్లో గురు వారం అవగాహన ర్యాలీ నీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈ హిమో ఫిలియా కొన్ని కుటుంబాలలో మేనరిక వివాహ సంబంధల ద్వారా పుట్టిన పిల్లలకు వస్తుందని, తీవ్రమైన రక్త స్రావం ఉంటుందని, ర్నక్త గడ్డ కట్టక పోవడం లాంటి సమస్య లు ఉన్నవారు వెంటనే ప్రభుత్వ హాస్పిటల్ వైద్యుల ను సంప్రదించ వలసినదిగా కోరారు. అదేవిధంగా ఆరోగ్య సిబ్బంది హిమోఫీలియా పై ప్రజలకు అవగాహనా కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మధిర మండల పరిధిలోని దెందుకూరు, మాటూరు పేట పిహెచ్సి మధిర పీపీ యూనిట్ వైద్యులు పారా మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు నమోదు కార్యక్రమంపై వ్యవసాయ విస్తరణ అధికారులకు శిక్షణ కార్యక్రమం

**బోనకల్, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని రైతు వేదిక నందు ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం గురించి సహాయ వ్యవసాయ సంచాలకులు (మధిర) స్వర్ణ విజయ చంద్ర మాస్టర్ ట్రైనర్ గా డివిజన్ పరిధిలోని వ్యవసాయ అధికారులకు మరియు వ్యవసాయ విస్తరణ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ పథకంలో కేంద్ర ప్రభుత్వ పథకాలన్నీ రైతులకు సులువుగా అందుబాటులో ఉండటానికి మరియు రైతు భూముల వివరాలు అన్ని ఒక దగ్గర అనుసంధానించడానికి ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. జిల్లా లోని అందరూ రైతులు మొబైల్ యాప్ ద్వారా కానీ వెబ్ పోర్టల్ ద్వారా కానీ వ్యవసాయ విస్తరణ అధికారులు వారి క్లస్టర్ పరిధిలో గల అన్ని గ్రామాలలో క్యాంపు ను చేపట్టడం జరుగుతుంది. తాత్కాలికంగా ఈ నెల 22 తేదీ నుంచి ఈ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా చేపట్టి నెల రోజుల్లో అందరి రైతులను అగ్రి స్టాక్ యాప్ ద్వారా నమోదు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మరో మాస్టర్ ట్రైనర్ వ్యవసాయ అధికారి(సాంకేతిక) పవన్ కుమార్ మరియు మండల వ్యవసాయ అధికారులు పి. వినయ్ కుమార్ (బోనకల్), ఎస్. మానస (చింతకాని), కె. సాయి దీక్షిత్(మధిర), టి. వేణు యాదవ్ (ముదిగొండ) మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసినా కార్యకర్తలు

**బోనకల్, ప్రభాతవార్త :**




ఏఐసీసీ మరియు పిసిసి ఆదేశాల మేరకు బోనకల్ మండల పరిధిలోని కలకోట, రాయన్నపేట గ్రామాలలో నేడు జై బాపు...జై భీమ్...జై సంవిధాన్ ముందుగా కలకోట గ్రామంలో పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ తండ్రి స్వర్గీయ పైడిపల్లి వెంకటేశ్వరరావు వర్ధంతి సందర్భంగా విగ్రహానికి ఘన నివాళులర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు పి.సి.సి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు (కోటి) మాజీ జడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు. కలకోట గ్రామ శాఖ అధ్యక్షులు చావ లక్ష్మణరావు ఎస్సీ సెల్ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ బోనకల్లు మండల మాజీ ఎస్సీ సెల్ బందెల ముత్తయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు బద్రు నాయక్ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు జెన్ ప్రీ కుమార్ మరియు మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు.

# మోసపూరిత రికార్డుల రద్దుకు భూభారతిలో అవకాశం

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**

**ఆళ్లపల్లి ఏప్రిల్ 17 ప్రభాతవార్త:**

తెలంగాణలో రాష్ట్రంలో వ్యవసాయ భూముల నిర్వహణకు కొత్తగా భూ భారతి పోర్టల్ వచ్చిందని పైలట్ ప్రాజెక్టుగా రాష్ట్రంలోని 4 మండలాల్లో ఈ సేవలు అందుబాటులోకి వచ్చాయి. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా ఈ సేవలు ప్రారంభమవుతాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న అతి మారుమూల మండలంలో ఆళ్లపల్లి రైతు వేదికలో గురువారం భూభారతి అవగాహనపై జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులకు భూభారతి పై అవగాహన కోసం కలెక్టర్ మాట్లాడుతూ. గత ప్రభుత్వ హయాంలో భూ సమస్యలపై ధరణి పోర్టల్ రైతులు పట్టాలు మార్పిడిపై సాదా బైనామాలపై అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని మండల రెవెన్యూ కార్యాలయంలో సమస్యలు పరిష్కారం కాకుండా జిల్లా కలెక్టర్ వద్దనే పరిష్కారం అయ్యేటట్లు గత ప్రభుత్వం చేసిందని రైతులు అనేక భూ సమస్యలపై ఇబ్బందులు పద్దారని దానిని దృష్టిలో పెట్టుకొని ఇప్పుడు ఉన్నటువంటి ఈ ప్రభుత్వం మళ్లీ యధావిధిగా పాత పద్ధతిలోనే రెవిన్యూ వ్యవస్థను భాగస్వామ్యం చేసిందని ఏ సమస్య ఉన్న ప్రతి రైతుకు భూ సమస్యలపై ఈ భూభారతి చట్టంలో ఉన్న అంశాలు పై రెవిన్యూ కార్యాలయంలోనే రైతులకు న్యాయం జరుగుతుందని. ఎవరు అదర్య పడవద్దని ఇప్పుడున్న పట్టాలు మళ్లీ ఏమవుతాయోనని కంగారు పడవద్దని వారన్నారు. భూ భారతి చట్టం ప్రకారం.... ప్రతి రైతుకు లేదా కుటుంబానికి భూమి మొత్తానికి భూ ఆధార్ రానుందని ఇందుకోసం ప్రభుత్వం చర్యలు చేపడుతుందని హక్కుల బదలాయింపు జరగ్గానే గ్రామ వహాణీలో నమోదయ్యేలా అధికారులు చర్యలు తీసుకుంటారని ధరణిలో అప్పీల్ వ్యవస్థకు అవకాశం లేకపోగా... భూ భారతిలో మాత్రం అవకాశం కల్పించారని భూ సమస్యల పరిష్కారానికి జిల్లా స్థాయిలో రెండెంచెల అప్పీల్ వ్యవస్థ ఉంటుందని అన్నారు. మొదటగా ఎమ్మార్వోలు ఇచ్చే పట్టా పాసు పుస్తకాల్లో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఆర్డీవో కు దగ్గరకు వెళ్తుందని అక్కడ కూడా ఏమైనా అభ్యంతరాలు ఉంటే జిల్లా కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చు.



అంతేకాకుండా... కలెక్టర్ ఇచ్చే తీర్పుపై అభ్యంతరాలుంటే భూ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించే వీలు ఉంటుందని ఈ అప్పీళ్ల వ్యవస్థ ద్వారా.. నేరుగా కోర్టుకు వెళ్లే పని ఉండదని ధరణి ఉన్నప్పుడు అప్పీళ్ల వ్యవస్థ లేకపోవటంతో... చాలా మంది రైతులు భూ సమస్యలపై కోర్టులు ఆశ్రయించాల్సి వచ్చిందని వారన్నారు. ఈ భూభారతి చట్టంలో ఇచ్చిన అంశాలపై రైతులకు న్యాయం జరుగుతుందని రైతులు కిందిస్థాయి నుండి పై స్థాయికి వెళ్లే పరిస్థితి లేకుండా ఈ ప్రభుత్వం రైతులను దృష్టిలో పెట్టుకొని ఈ భూభారత చట్టం తీసుకు వచ్చిందని సన్నా చిన్నా రైతు కారులకు కూడా ఈ చట్టంలో న్యాయం జరుగుతుందని వారసత్వ పట్టాలు సులభంగా జరుగుతాయని వారు రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి మాట్లాడుతూ జిల్లాలోని గిరిజన మండలం అయిన ఆళ్లపల్లి మండలాన్ని ఎన్నుకున్నందుకు భూభారతి చట్టంలో ఉన్న అంశాలను రైతులకు అవగాహన కల్పించినందుకు కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు మండల ప్రజలు తరపున హర్షం వ్యక్తం చేస్తున్నానని అన్నారు. మండలంలో ఉన్న సమస్యలపై రహదారులపై విద్యుత్ భూ సమస్యలపై రైతులు బాధపడుతున్న వారి స్థితిగతులపై ప్రతి రైతుకు న్యాయం జరగాలని మళ్లీ ఈ మారుమూల మండలానికి రైతులకు న్యాయం జరగాలంటే ఈ మండలంలో భూ సమస్యలు చాలా ఉన్నాయని ఇక్కడ గిరిజన ప్రజలే ఉన్నారని వారి సమస్యలు పరిష్కారం కావాలంటే మా మండలంలో మీరు రైతుల సమస్యలను పరిశీలిస్తేనే పరిష్కారం దొరుకుతుందని తప్పకుండా మా మండలానికి మీరు రావాలని వారు కోరారు. రాయి గూడెం గ్రామ ప్రజల జీవన విధానం పై వారికి వర్షాకాలం వచ్చిందంటే ఒకవైపు కిన్నెరసాని మరోవైపు రహదారి లేకపటు వెళ్ళాలి అన్నా రహదారి మార్గాలు లేవని ఆ గ్రామ



ప్రజలకు రహదారి పరిష్కారం చేయాలని తెలియజేశారు. మాజీ వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య సిపిఐ ఆధ్వర్యంలో కలెక్టర్ జితేష్ వి పాటిల్ సల్వాతో సత్కరించి బుకే అందజేశారు. అనంతరం మండల కేంద్రంలో ఉన్న సమస్యలు సిసి రోడ్లు. ఆళ్లపల్లి నుండి అనిచెట్టి పల్లి వరకు డబుల్ రోడ్డు ఆళ్లపల్లి నుండి మామ కన్ను మార్గమధ్యలో కిన్నెరసానిపై బ్రిడ్జి నిర్మాణం ఫారెస్ట్ ఆటంకాలపై ఆగిపోయిందని మండల కేంద్రంలో ఒక రెసిడెన్షియల్ కాలేజీ ఏర్పాటు చేయాలని అలానే ఎస్సీ బీసీ హాస్టల్ కూడా మంజూరు చేయాలని మండల కేంద్రం నుండి వెంకటాపురం బిటి రోడ్డు మంజూరు చేయాలని మండల కేంద్రంలో అన్ని శాఖల సమీకృత భవనాలను ఏర్పాటు చేయాలని మర్కోడు నుండి కరకగూడెం వరకు మార్గమధ్యంలో ఉన్న రహదారిని బీటీ రోడ్డును మంజూరు చేయాలని ప్రభుత్వాలు బీటీ రోడ్డు ఏర్పాటు చేసిన ఫారెస్ట్ అధికారులు ఆటంకాలపై ఇబ్బందులపై రహదారులు ఏర్పాటు కాకపోవటంతో ఈ ప్రాంతంలో ఉన్న ఆదివాసి గిరిజనలు రహదారులు లేక నరకయాతన పడుతున్నారని మండల ప్రజల దృష్టిలో పెట్టుకొని కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు వినతి పత్రం అందజేశారు. వారు ఇచ్చిన సమస్యలపై కలెక్టర్ జితేష్ వి పాటిల్ స్పందించి తప్పకుండా అవి పరిష్కరించే విధంగా చూస్తానని నా వంతు నేను పని చేస్తానని వారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అధికారులు వివిధ పార్టీ నాయకులు ప్రజలు రైతులు పాల్గొన్నారు.



# మ్యూజియంకు సందర్శకులు వచ్చేలా ఆటో డ్రైవర్‌లు సహకారం అందించాలి

**-పర్యాటకులకు, సందర్శకులకు మ్యూజియం యొక్క ఆవశ్యకతను తెలియజేయండి**

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

పాత తరం గిరిజనుల ఆచార వ్యవహారాలు సంస్కృతి సాంప్రదాయాలు,150 సంవత్సరాల ముందు వారి జీవనశైలి కట్టుబాట్లు నేటి తరానికి తెలియజేసే విధంగా రూపొందించిన గిరిజన మ్యూజియంను భక్తులకు, పర్యాటకులకు తెలియజేసి, వారు మ్యూజియమును సందర్శించే విధంగా భద్రాచలం ఆటో డ్రైవర్లు ప్రత్యేక బాధ్యత తీసుకొని మ్యూజియం అభివృద్ధికి మీ వంతు సహకారం అందించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన భవనంలో భద్రాచలంలోని ఆటో రిక్షా యూనియన్ లీడర్లు, డ్రైవర్లతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వారికి కొన్ని సూచనలు ఇస్తూ భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దర్శనానికి వచ్చే భక్తులు పర్యాటకులు తప్పనిసరిగా పర్ణశాల, పాపికొండలు చూడడానికి వెళ్లడానికి మొగ్గుచూపుతారని అంతకంటే ముందు గిరిజన సాంప్రదాయాలతో నెలకొల్పిన ట్రైబల్



మ్యూజియం చూసే విధంగా భక్తులకు తెలియజేయాలని అన్నారు. ట్రైబల్ మ్యూజియంలో పాత తరం కళాఖండాలతో పాటు వారి వ్యవసాయ పద్ధతులు, గిరిజన వంటకాలు, పాతకాలపు ఇండ్లు వెదురుతో తయారుచేసిన వివిధ కల్చర్ కు సంబంధించిన బొమ్మలు, పెయింటింగ్ చిత్రాలు అన్ని మ్యూజియంలో ఏర్పాటు చేశామని అన్నారు. గిరిజన సాంస్కృతి అంతరించిపోకుండా ముందు తరానికి తెలిసే విధంగా అన్ని మౌలిక వసతులతో పాటు చిన్నపిల్లలకు క్రీడలకు సంబంధించిన ఆట వస్తువులు, పాత తరం గిరిజనులు వేటాడే విల్లంబులతో ఆర్చరీ, నేటితరం యువకులు ఇష్టంగా ఆడుకునే బాక్స్ క్రికెట్, బీచ్ వాలీబాల్ గ్రౌండ్ ఏర్పాటు చేశామని, మ్యూజియంను వేరే రాష్ట్రాల నుండి వచ్చేవారు మ్యూజియంను సందర్శించి వారి కల్చర్ యొక్క సారాంశాన్ని తెలుసుకొని పాతతరం గిరిజన వంటకాలు తనివి తీర చెవి చూసి సంతోషంగా వెళ్లేలా సంబంధిత ఆటో డ్రైవర్లు గురుతర బాధ్యత తీసుకోవాలని, మ్యూజియం సందర్శించడానికి వచ్చే పర్యాటకుల వద్ద అధిక రేట్లు వసూలు చేయకుండా నామమాత్రం రేట్లు తీసుకోవాలని అన్నారు. అనంతరం గిరిజన మ్యూజియంనకు సంబంధించిన వాల్ పోస్టర్లు, స్టిక్కర్లు సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజు, భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్, ఐటీడీఏ యూనిట్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆటో డ్రైవర్లకు అందించి ఆటోరిక్షా లకు స్టిక్కర్లు అంటించారు. ఈ కార్యక్రమంలో ఏవో సున్నం రాంబాబు, మేనేజర్ ఆదినారాయణ, మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి, ఐటీడీఏ కార్యాలయం సిబ్బంది ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.



# తలసేమియా, సికిల్సెల్ ఎనిమియా వ్యాధి నివారణకు ఐటిసి పిఎస్పిడి సహకారం

**-ఐఆర్‌సీఎస్‌కు వ్యాధి పరీక్ష కిట్‌లు వితరణ చేసిన ఐటీసీ**

**-కృతజ్ఞతలు తెలిపిన డా.ఎస్.ఎల్.కాంతారావు**

**భద్రాచలం, ప్రభాతవార్త :**



పుట్టుకతో వచ్చు తలసేమియా, సికిల్సెల్ ఎనిమీయా వ్యాధి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అధికంగా ఉన్నదని, ఈ వ్యాధితో బాధపడుతున్న వారికి రక్తం 20 రోజులకు ఒకసారి క్రమం తప్పకుండా ఎక్కించాల్సిన అవసరం ఉంది. దీంతో గిరిజనేతర సంక్షేమం, పేద ప్రజల సౌకర్యార్థం ఐటిసి పిఎస్పిడి సంస్థ ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. ఈ వ్యాధి నివారణ, నిర్ధారణ పరీక్షల కొరకు, ఐటిసి పిఎస్పిడి సారపాక తరుపున రూ.5లక్షల విలువ గల 1800 కిట్లు (పరికరాలను) ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రం భద్రాచలం వారికి అందించారు.వ్యాధి నిర్ధారణ పరీక్షల కిట్స్ అందించిన ఐటిసి పిఎస్పిడి మిల్ యూనిట్ హెడ్ శైలేంద్రసింగ్, జనరల్ మేనేజర్ పి. శ్యామ్ కిరణ్, ప్రోగ్రాం ఆఫీసర్ డి. చెంగల్రావులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం తరుపున జిల్లా కో.ఆర్డినేటర్ డా.ఎస్.ఎల్.కాంతారావు ధన్యవాదాలు తెలుపుతూ శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంను ఇదే విధంగా తదుపరి మూడు సంవత్సరాలు కొనసాగించవలెనని డా.ఎస్.ఎల్. కాంతారావు ఐఆర్సీఎస్ జిల్లా కోఆర్డినేటర్ కోరగా, సానుకూలంగా స్పందించిన ఐటీసీ యాజమాన్యం అందుకు తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అదే విధంగా ఈ కార్యక్రమం నిర్వహణకు పూర్తిగా సహకారం అందించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భద్రాచలంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రంలో ఉచితంగా తలసేమియా, సికిల్సెల్ ఎనిమియా వ్యాధి నిర్ధారణ పరీక్షలను ఎలక్ట్రోఫర్సీస్ పద్దతిలో నిర్వహిస్తామని, ప్రైవేట్ లేబరేటరీలలో రూ.2000లు పరీక్షలకు ఖర్చు అవుతుందని, ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని డా.ఎస్.ఎల్.కాంతారావు కోరారు. ఈ కార్యక్రమంలో వై.సూర్యనారాయణ, జి. రాజారెడ్డి, వి.కామేశ్వరరావు, గోళ్ళ భూపతిరావు, వల్లంటి దేశప్ప, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో ఆఖరి వడ్ల గింజ వరకు ధాన్యం కొంటాం

**-ఎమ్మెల్యే రాగమయి**

**కల్లూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :**



అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆఖరి వడ్ల గింజ వరకు ధాన్యం కొంటాం అని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. గురువారం కల్లూరు మండలం, పుల్లయ్య బంజర్ గ్రామం లో వరి కొనుగోలు కేంద్రం ను ఎమ్మెల్యే పరిశీలించారు. పుల్లయ్య బంజర్ వరి కొనుగోలు కేంద్రం లో సీసీల ద్వారా రైతు పంట, కొనుగోలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కక్కడ అకాల వర్షాలు వల్ల తడిచిన ధాన్యం వివరాలు అధికారులు, రైతులు ద్వారా తెలుసుకొని ప్రస్తుత పరిస్థితి ని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి తెలియజేసారు. అనంతరం పుల్లయ్య బంజర్ వరి కొనుగోలు కేంద్రం లో రోజుకు 8 లారీలు లోడ్లు కొనుగోలు జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ బోగస్ ప్రచారాలు నమ్మద్దు.. వరి కొనుగోలు కేంద్రం లో చివరి వరిగింజ వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అని రైతులకు భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గత సీజన్ లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు ఖాతాల్లో వేసిన బోనస్, పంట డబ్బులు చూసుకోండి అని టిఆర్ఎస్ పార్టీ కి చురకలు అంటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పదు అని, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతులు ప్రభుత్వం అని ఎమ్మెల్యే రాగమయి తెలిపారు. రైతుల సంక్షేమానికి అనేక పథకాలు అందిస్తున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి బట్టి, తుమ్మల, పొంగులేటి కి రైతులు తరుపున ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, కల్లూరు మండలం సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రరావు, పెద్ద బోయిన నరసింహారావు, కిష్టం శెట్టి కొండలు, మాడిశెట్టి శ్రీనివాసరావు , బండెల రాధాకృష్ణ, బోబోలు కృష్ణయ్య, ఐకెపి సెంటర్ మహిళలు, కల్లూరు పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆలకుంట నరసింహారావు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్

# నేడు గుడ్ ఫ్రైడే



**ఖమ్మం కల్చరల్, ప్రభాతవార్త:**
లోక రక్షకుడైన యేసుక్రీస్తు శిలువ వేయబడి కల్వరి వద్ద తన మరణాన్ని గుర్తు చేసుకునే రోజే గుడ్డే క్రైస్తవులు చర్చీలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. క్రీస్తు సువార్తల ఆధారంగా క్రీస్తును శిలువ వేయడం శుక్రవారమే జరిగింది. గుడ్డైడే క్రీస్తు శకం 33గా అంచనా వేయబడింది. గుడ్డే పవిత్రవారం సమయంలో పవిత్రమైన 3రోజుల భాగంగా ఈస్టర్ ఆదివారానికి ముందు వచ్చే శుక్రవారం రోజున ఆచారిస్తారు. క్రీస్తు దేవాలయ రక్షకుల చేత గెత్సేమన్ తోటలో అతని అనుచరుడైన యూదా ఇస్కరియోతు మార్గదర్శకత్వం ద్వారా ఖైదు చేయబడ్డాడు. క్రీస్తుకు ద్రోహం చేసిన యూదా ధనాన్ని అందుకున్నాడు. అతను ఎవరిని ముద్దు పెట్టుకుంటాడో వారిని ఖైదు చేయాలని ద్వారపాలకులకు చెప్పాడు. క్రీస్తు అన్నా గృహనికి తీసుకువెళ్ళబడ్డాడు. అతను అప్పటి ప్రధాన పూజారి అయిన సియాఫాస్ మామ అక్కడ అతను ప్రశ్నించబడిన పెద్దగా ఫలితం రాలేదు. అందుకనే ప్రధాన పూజారి అయిన సియాఫాస్ వద్దకు సంకెళ్ళతో పంపించబడ్డాడు. అక్కడ న్యాయనిర్ణేతల మండలి సమావేశమైంది. క్రీస్తుకు వ్యతిరేకంగా చాలా మంది సాక్షులు అపరాధ పూరిత వాక్యలు చేశారు. క్రీస్తు దేనికి సమాధానమివ్వలేదు. చివరికి ప్రధాన పూజారి నువ్వుపవిత్రమైన వ్యక్తివా? దేవుని కుమారుడివా అను విషయాన్ని తమకు చెప్పడాన్ని జీవించి ఉన్న దేవుని ద్వారా ప్రమాణం చేయి అని నేను అడుగుతున్నాను అని చెప్పి గంభీరమైన ప్రతిజ్ఞ చేసి స్పందించవలసిందిగా క్రీస్తుచే ప్రమాణం చేయించాడు. దానికి క్రీస్తు ఈ విధంగా చెప్పాడు. అది మీరు. చెప్పారు. కొద్ది కాలంలో దేవుని కుడివైపున కూర్చున్న మానవుని కుమారుడు స్వర్గంమబ్బులపై రావడాన్ని చూస్తారు. ప్రధాన పూజారి క్రీస్తుపై దైవ నింద వేశాడు. సంహేద్రిన్ మరణశిక్షకు అంగీకరం తెలుపుతాడు. ఈ విచారణలు కొనసాగుతున్నప్పుడు భవన ప్రాంగణంలో నిరీక్షి స్తున్న పీటర్ కూడా ప్రక్కన ఉన్న వ్యక్తులతో 3సార్లు క్రీస్తుకు వ్యతిరేకంగా మాట్లాడారు. పీటర్ తనకు వ్యతిరేకంగా 3సార్లు మాట్లాడతాడని క్రీస్తుకు ముందే తెలుసు రెండు ప్రయాల్నా కోసం ఒకటి రాత్రి సమయంలో, మరోకటి పగటి సమయంలో జరిగాయి. జాతిని నాశనం చేయడం సీజర్కి పన్ను కట్టడానికి వ్యతిరేకించడం తానే రాజుగా ప్రకటించుకోవడం అనే నేరాల కింద మొత్తం సమూహం క్రీస్తును ఆ రోజు ఉదయం రోమన్ గవర్నర్ పొంటియస్ పిలేట్ వద్దకు తీసుకొచ్చారు. తన సొంతం చట్టం ద్వారా క్రీస్తు విషయంలో తీర్పు చెప్పాలని మరణశిక్షను అమలు చేయాలని పిలేట్ జ్యూవిస్ నాయకులను ఆదేవించాడు. పిలేట్ క్రీస్తును ప్రశ్నించాడు. మరణశిక్షకు ఎలాంటి ఆధారం లే వని చెప్పాడు. క్రీస్తును కొరడాలతో కొట్టి విడుదల చేయాలని పిలేట్ భావించాడు. అతన్ని శిలువ వేయాలని కోర తారు. ప్రధాన పూజారులు పిలేట్కు నూతన నేరం గురించి వివరించారు. అతను తాను దేవుని క మారుడినని వాదించాడు. అందువల్ల క్రీస్తుకి మరణదండన విధించాలని చెప్పారు. ఈ పరిణామం పిలేట్ను భయంతో నింపింది. అతను క్రీస్తును రాజభవనంలోకి తీసుకోని వచ్చి అతని ఎక్కడి నుండో వచ్చింది చెప్పాలని చెప్పారు. చివరసారిగా ప్రజ సమూహం ముందుకు రావడానికి ముందు పిలేట్ క్రీస్తు అమాయకుడని ప్రకటించాడు. ఈనిందతో తనకు ఏలాంటి సంబంధం లేదని చెప్పటానికి ప్రజా సమూహం చేసే ధర్నాను అలస్యం చేయడానికి పిలేట్ క్రీస్తుకు శిలువ వేయాడానికి అప్పగించాడు. క్రీస్తు తన శిలువను శిక్ష అమలు చేసే స్థలానికి మోసుకొని వస్తాడు. ఈ ప్రదేశాన్ని (కల్వరి) అని పిలుస్తారు. అక్కడ క్రీస్తుతో పాటు మరో ఇద్దరికి శిలువ వేయబడ్డారు. ఆ శిలువ పై 6గంటల పాటు క్రీస్తు విపరీతమైన బాధను అనుభవించాడు. శిలువపై అతని చివరి 3గంటల్లో అనగా మధ్యాహ్నం 12గంటల నుండి 3గంటల వరకు చీకటి అయిపోయింది. ఒక పెద్ద ఆర్తనాదంతో క్రీస్తు తన శ్వాసను విడిచిపెట్టాడు. అప్పుడు భుకంపం సంభవించింది. గోపురాలు బద్దలయ్యాయి. దేవాలయంలో ఉన్న తెరలు చినిగిపోయాయి. ఆ శిలువ వేసిన ప్రదేశంలో కాపల ఉన్న సైనాదిపతి ఇతను దేవుడు కుమారుడని ప్రకటించాడు. క్రీస్తు మరణం పొందిన గుడ్ ఫ్రైడే రోజున క్రైస్తవ సోదరులు చర్చీలలో ప్రత్యేక పార్థనలు చేస్తారు. క్రీస్తు జననం క్రిస్టమస్ పండుగ క్రీస్తు పేరిట ప్రాయచిత్తం, ఉపవాసాలను పాటిస్తారు. ఈ సమయాన్నే ఈస్ట్ వెడ్నెస్ నుండి ప్రారంభమవుతుంది. ఇది గుడ్ ఫ్రైడ్ రోజుకు అంతమోతుంది దీనినే లెంటెన్ అంటారు. యేసుక్రీస్తు శిలువ వేయబడిన రోజు గుర్తుగా ప్రతి స 0వత్సరం క్రైస్తవ ధర్మాన్ని పాటించేవారు కోయ్యతో చేసిన శిలువను చర్చీలలో ఉంచి ప్రార్థిస్తారు. క్రిస్టియన్ సోదరులు ఆ శిలువను ముద్దాడుతారు. ఆ తర్వాత మధ్యాహ్నం నుండి 3గంటల వరకు క్రీస్తు సిద్ధాంతాలను చదివి భక్తులకు వినిపించి వారితో చదివిస్తారు. శిలువ వేయబడిన క్రీస్తును స రించుకుంటారు. గుడ్డైడ్ రోజు చర్చీలో గంటలు మూగబోతాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో చర్చీలు గుడ్ ఫ్రైడే ప్రార్థనలకు సన్నద్ధమయ్యాయి.



## తలసేమియా ఇంటర్నేషనల్ ఫెడరేషన్ సహకార కేంద్రంగా కమల హాస్పిటల్

**ఖమ్మం ఏప్రిల్ 17, ప్రభాత వార్త:**
హైదరాబాద్లోని తలసేమియా అండ్ సికిల్ సెల్ సొసైటీ కింద పనిచేస్తున్న కమల హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఫర్ తలసేమియా అండ్ సికిల్ సెల్ డిసీజ్... భారతదేశంలోని ప్రతిష్టాత్మక తలసేమియా ఇంటర్నేషనల్ ఫెడరేషన్ (టిఐఎఫ్ ) సహకార కేంద్రాలలో ఒకటిగా అధికారికంగా నియమించబడింది. ఈ గుర్తింపు తలసేమియా, సికిల్ సెల్ డిసీజ్ ( ఎస్ సి డి)తో సహా హిమోగ్లోబినోపతి రంగంలో సంరక్షణ, విద్య, పరిశోధన ప్రమాణాలను పెంచడానికి కట్టుబడి ఉన్న ప్రపంచవ్యాప్త ఉన్నత కేంద్రాల నెట్వర్క్లో చేర్చబడుతుంది. ఇది భారతదేశ ఆరోగ్య సంరక్షణ రంగంలో ఒక ముఖ్యమైన విజయంగా నిలిచింది. ఈ ప్రతిష్టాత్మక ఎంపిక ప్రపంచ ప్రఖ్యాత నిపుణులు నిర్వహించిన కఠినమైన, బహుళదశల అంతర్జాతీయ ఎంపిక ప్రక్రియ ఫలితంగా జరిగింది, ఇందులో భాగంగా కమలా హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ ప్రస్తుతం టిఐఎఫ్ నేతృత్వంలోని శక్తివంతమైన ప్రపంచ వేదికలో చేరింది. ఇది వ్యాధి తీవ్రత, భారం ఎక్కువగా ఉన్న దేశాలలో సమగ్ర సంరక్షణను మెరుగుపరచడానికి, వైద్య శిక్షణను బలోపేతం చేయడానికి, సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఉద్దేశించబడింది. సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రితేష్ దేవ్డా, శివరతన్, రత్నావళి కొత్తపల్లి ఉపాధ్యక్షులు, డాక్టర్ చంద్రకాంత్ అగర్వాల్ అధ్యక్షులు, డాక్టర్ సుమన్ జైన్ కార్యదర్శి , అలీమ్ బేగ్ జాయింట్ సెక్రటరీ, మొహమ్మద్ అమీన్ లు అభినందనలు తెలిపారు.



## ఉత్తమ సేవలు అందించిన సూపర్వైజర్ను అభినందించిన డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ కళావతి బాయి

**ఖమ్మం ఏప్రిల్ 17, ప్రభాత వార్త:**
క్షయ వ్యాధి నివారణ లక్ష్యంగా పనిచేస్తున్న మధిర ట్రీట్మెంట్ యూనిట్ లో విధులు నిర్వహిస్తున్న సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ ఎన్ సందీప్, సీనియర్ ట్రీట్మెంట్ ల్యాబ్ సూపర్వైజర్ కె శివ లను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ బి కళావతి బాయి అభినందిస్తూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో మధిర సివిల్ హాస్పిటల్ డాక్టర్ కే అనిల్ కుమార్ , డాక్టర్ పృథ్వి, డాక్టర్ మనోహర్, టీబి నోడల్ ఆఫీసర్ ఇ విజయ్ కుమార్, సిహెచ్ఓ వెంకటేశ్వర్లు, హెచ్ ఎస్ కొండయ్య, హెచ్ ఏ శ్రీనివాస్, ఎల్ డి సి గౌతమ్, సిబ్బంది సంధ్యా అనురాధ పాల్గొన్నారు.

## యస్.బి.ఐ.టి.లో ఆరోహన్" టెక్నికల్ ఫెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ



**ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 17, ప్రభాతవార్త:**
ఈ నెల 25న యస్.బి.ఐ.టి. కళాశాలలో నిర్వహించనున్న టెక్నికల్ ఫెస్ట్ ఆరోహన్2025 కు సంబంధించిన పోస్టర్ థీమ్ సాంగ్ ను గురువారం కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమంలో ప్రసంగిస్తూ విద్యార్థులకు విద్యతో పాటు వినోదం కూడా అందించాలనే ఉద్దేశ్యంతో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జి. ధాత్రి కళాశాల ప్రిన్సిపల్ జి. రాజ్ కుమార్ , అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎ.వి.వి. శివ ప్రసాద్, జె. రవీంద్రబాబు, యన్. శ్రీనివాసరావు, హెచ్.ఒ.డిలు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## 20న నెల నెలా... వెన్నెల

### హక్కు నాటిక ప్రదర్శన

**ఖమ్మం కల్చరల్ ఏప్రిల్ 17 ప్రభాతవార్త:**
ఈనెల 20వ తేదీసాయంత్రం 6 గంటలకు భక్త రామదాసు కళాక్షేత్రం ఖమ్మం నందు నెలనెలా వెన్నెల 93వ నెల కార్యక్రమం ఉంటుందని నెల నెలా.. వెన్నెల నిర్వాహకులు అమరజీవి అన్నాబత్తుల రవీంద్రనాథ్ కళా సాంస్కృతిక సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు మోటమర్రి జగన్మోహన్రావు, అన్నా బత్తుల సుబ్రహ్మణ్య కుమార్, కే దేవేంద్ర ఖమ్మం కళాపరిషత్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ నాగబత్తిని రవి, డాక్టర్ వేల్పుల విజేత ప్రజానాట్యమండలి అధ్యక్ష కార్యదర్శులు నామ లక్ష్మీనారాయణ వేముల సదానంద్ గురువారంఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల కార్యక్రమాలలో భాగంగా సిరిమువ్వ కల్చరల్స్ హైదరాబాద్ వారి హక్కు నాటిక ప్రదర్శన, స్థానిక కళాకారుల కళా ప్రదర్శనలు ఉంటాయని పేర్కొన్నారు. ఈనెల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి ఆత్మీయ అతిథులుగా శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత మల్లెంపాటి శ్రీధర్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రధాన కార్యదర్శి ఖమ్మం మెంతుల శ్రీశైలం తదితరులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి కళాభిమానులు, కళాకారులు, ప్రేక్షకులు ఖమ్మం పుర ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# నేడు భూభారతి చట్టంపై అవగాహన సదస్సు

## - సమావేశంలో పాల్గొననున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్

**పినపాక ప్రభాతవార్త, ఏప్రిల్ 17:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి చట్టంపై మండల రైతులకు అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రైతులతో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని తాసిల్దార్ అద్దంకి నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా అయన తహసీల్దార్ కార్యాలయంలో గురువారం మాట్లాడుతూ భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై నేడు ఉదయం 10 గంటలకు మండల పరిధిలోని ఇ బయ్యారం అడ్డా రోడ్ లో గల జి వి ఆర్ ఫంక్షన్ హాల్ లో రైతులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్షేత్ర స్థాయిలో భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన భూభారతి నూతన చట్టంపై అవగాహనా సదస్సులో స్థానిక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,భద్రాచలం రెవెన్యూ డివిజనల్ అధికారి దామోదర్ పాల్గొంటారని అయన తెలిపారు.భూ సమస్యల పరిష్కారానికై ప్రజల నుంచి వచ్చిన అభిప్రాయాలను క్రోడీకరించి ప్రభుత్వం భూ భారతి చట్టం రూపొందించినదని తెలిపారు. అవగాహనా సమావేశానికి మండల పరిధిలోని రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని తాసిల్దార్ అద్దంకి నరేష్ కోరారు.

# పాఠశాలలను తనిఖీ చేసిన డీఈఓ

**కరకగూడెం,ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యా శాఖ అధికారి వెంకటేశ్వర చారి , ఏ ఎం ఓ నాగరాజుశేఖర్ గురువారం జిల్లా పరిషత్ కరకగూడెం,జిల్లా పరిషత్ బట్టుపల్లి పాఠశాలలు ,మండల విద్యా వనరుల కేంద్రం ను సందర్శించారు .ఈ సందర్భంగా పాఠశాలలో జరుగుతున్న నవోదయ పాఠశాల తాత్కాలిక మరమ్మతుల పనులు ,పాఠశాలల పలు రికార్డ్స్, సమ్మేటివ్ పరీక్షలు పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిని జి మంజుల, బట్టుపల్లి ప్రధానోపాధ్యాయులు టి మోహన్ బాబు పాఠశాల సిబ్బంది ,సి ఆర్ పి లు పాల్గొన్నారు.

# పవర్ లిఫ్టర్ రాజేష్‌కు అభినందనలు

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 17 ః**



ఇటీవల ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి పవర్‌లిఫ్టింగ్ పోటీలలో బీటీపీఎస్‌లో పీఏగా విధులు నిర్వహిస్తున్న పి.రాజేష్ పాల్గొని 74కేజీల కేటగిరి, 110కేజీల బెచ్‌ప్రెస్ విభాగంలో ప్రథమస్థానం సాధించినందుకుగాను బీటీపీఎస్ చీఫ్‌ఇంజనీరు బి.బిచ్చన్న ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ సెక్రెటరీ కల్తీ నాగేశ్వరరావు, డీఈ సత్యనారాయణ, ఏడీఈ మూర్తి, సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భద్రత ముఖ్యం...

## - ఆన్‌లైన్ ఎల్‌సీపై అవగాహన సదస్సులో డీఈ కె.జీవన్‌కుమార్

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 17 ః**



విద్యుత్ ప్రమాదాలు నివారణ కొరకు యాజమాన్యం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, విద్యుత్ ఉద్యోగుల భద్రత ముఖ్యమని డీఈ కె. జీవన్‌కుమార్ అన్నారు. ఆయన గురువారం మణుగూరు ప్రభుత్వం ఐటీఐ నందు మణుగూరు సబ్ డివిజన్ విద్యుత్ ఉద్యోగలకు విద్యుత్ ప్రమాదాల నివారణ కొరకు ఆన్‌లైన్‌లో లైన్ క్లియర్(ఎల్‌సీ) తీసుకొను విధానంపై నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ పని ప్రదేశంలో అప్రమత్తంగా ఉండాలని, రక్షణ ప్రధానమని అన్నారు. అందులో భాగంగా యాజమాన్యం కొత్తగా యాప్‌ను ప్రవేశపెట్టేందుకు ఆన్‌లైన్‌లో లైన్ క్లియర్ విధానంపై విద్యుత్ ఉద్యోగులు, సిబ్బందికి ప్రత్యేకంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తుందన్నారు. ఈ విధానంపై అభిప్రాయాలను తెలుసుకునేందుకే సదస్సులు అని, విద్యుత్ ఉద్యోగుల అమోదంతోనే యాప్‌ను ప్రవేశపెట్టనుందని దీనిపై అందరం అవగాహన కలిగి ఉండాలన్నారు. తొలుత ఆన్‌లైన్‌లో లైన్‌క్లియర్ విధానంపై విద్యుత్ ఉద్యోగులకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పూర్తి వివరాలు తెలియజేస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ ఉమారావు, ఏఈలు వేణుగోపాల్, ప్రసన్నకుమారి, నరేందర్‌రెడ్డి, రోహిని తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ మార్తి సాయిమోహన్ యాదవ్‌కు సన్మానం

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 17 ః**



మణుగూరు ప్రభుత్వ ఏరియా అస్పత్రిలో ఇటీవల నూతనంగా భాద్యలు చేపట్టి వైద్యసేవలు అందజేస్తున్న డాక్టర్ మార్తి సాయిమోహన్ యాదవ్‌ను మండల సఖి ప్రెసిడెంట్ బింగి రమాదేవి, వైస్ ప్రెసిడెంట్ గుగులోత్ కవిత కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో సఖి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో పర్యటించిన యాదాద్రి టెంపుల్ ప్రధాన అర్చకులు

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 17ః**

యాదాద్రి లక్ష్మీనర్సింహాస్వామి ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీ నర్సింహాచార్యులు గురువారం మణుగూరులో పర్యటించారు. ఆయన మంగపేట మండలంలోని మల్లూరు శ్రీలక్ష్మీనర్సింహాస్వామి, భద్రాచలం శ్రీరాములోరి ఆలయాల సందర్శనలో భాగంగా మణుగూరుకు విచ్చేసినట్లు మేముసైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్టు సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలోట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






# రాహుల్ గాంధీపై అక్రమ కేసుల కుట్ర

## - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య

**అశ్వాపురం, ప్రభాతవార్త,ఏప్రిల్ 17:**



మండలం లోని ఓరుగంటి వీరయ్య భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో అశ్వాపురం మండల పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య మాట్లాడుతూ రాహుల్ గాంధీకి పెరుగుతున్న ఇమేజ్ ఓర్వలేక మోదీ సర్కార్ అక్రమ కేసుల కుట్రలకు తెర లేపుతుందని తెలంగాణ ప్రజలకు నిజాలు తెలియాలని రాష్ట్రవ్యాప్తంగా ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, కాంగ్రెస్ పార్టీ పెపర్ అయిన నేషనల్ హెరాల్డ్ పేపరు కి 90 కోట్లు రుణం ఇస్తే మనిలాండరింగ్ జరిగినట్లు ఎలా అవుతుంది అని రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పై అక్రమ కేసులు బిజెపి ప్రభుత్వం పెడుతుందని మనిలాండరింగ్ కేసు ముమ్మాటికి కక్షయ సాధింపు చర్యనని మోదీ హవా తగ్గుతున్న క్రమంలో రాహుల్ గాంధీ ఇమెజ్ ను బద్నాం చేసేందుకు అక్రమ కేసులు గాంధీ కుటుంబం ఏనాడూ కేసులకు భయపడింది లేదు అని స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నవారు అని బీజేపీ పార్టీలో ఏ ఒక్కరూ లేరని మోడీకి కనువిప్పు కలిగేలా దేశ వ్యాప్తంగా కుల గణనతో రాహుల్ గాంధీ మోడీకి రాజకీయ మరణ శాసనం రాసారని బీహార్ ఎన్నికల్లో ఓటమి భయంతోనే రాహుల్ గాంధీ , సోనియా గాంధీ పై అక్రమ కేసులు ఎన్నికలు రాగానే ప్రతి పక్షాలపై ప్రభుత్వ దర్యాప్తు సంస్థలను వాడడం మోదీ,అమిత్ షాకి అలవాటుగా మారిందని గుజరాత్ లో ఏఐసిసి సమావేశాలతో బీజేపీ నేతల్లో వణుకు మొదలైందని దేశం కోసం గాంధీ కుటుంబం చేసిన త్యాగాలు అసమనమైనవి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు,బచ్చు వెంకటరమణ, ఆవుల రవి, తూము వీరరాఘవులు, సామకూరి వెంకన్న, ధరావత్ హర్ష, వేముల విజయ్,ఎస్కే షారుక్, బరాసు సంపత్, కోలా శశికాంత్, జాన్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి

**పినపాక ప్రభాత వార్త, ఏప్రిల్ 17:**



మండల పరిధిలోని ఏడూళ్ల బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరచారి గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని పలు రికార్డులను తనిఖీ చేశారు.మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి అయన సిబ్బందికి సూచనలు అందించారు. కార్యక్రమంలో ఏఎంఓ నాగరాజు శేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు , మండల విద్యాధికారి కె.నాగయ్య,సిబ్బంది సీఆర్పీలు పాల్గొన్నారు.

# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా భూభారతి

## - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**గుండాల, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:**

రాష్ట్రంలో ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపటమే లక్ష్యంగా ప్రభుత్వం భూభారతిని ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. భూభారతి పోర్టల్ అమలులో భాగంగా గురువారం గుండాల రైతు వేదికలో భూభారతి చట్టం 2025 అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూముల విషయంలో ఎలాంటి సమస్యలు ఏర్పడిన సంవత్సర కాలంలో పరిష్కరించుకోవడానికి భూభారతి ద్వారా అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. భూ సమస్యలపై గతంలో కోర్టులను ఆశ్రయించే వారు అని నేడు కోర్టులను ఆశ్రయించకుండానే షెడ్యూల్ (ఏ ) ను ఏర్పాటు చేసి భూమి విలువ ఐదు లక్షలు లోపు ఉన్న పక్షంలో ఆర్డీవో స్థాయి, ఐదు లక్షల పై గా ఉన్న పక్షంలో కలెక్టర్ స్థాయి అధికారులు సమస్యను పరిష్కరించడానికి అవకాశం కల్పించారని తెలిపారు. భూమి విషయంలో దరఖాస్తు చేసుకున్న వ్యక్తి ఆ రోజు నుండి సంవత్సరకాలంలోపు సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. కలెక్టర్ స్థాయిలో సమస్యను పరిష్కారం కానిపక్షంలో సి సి ఎల్ ఏ కు ఫిర్యాదు చేసుకోవచ్చని సూచించారు. ప్రస్తుతం మండల తాసిల్దార్లు, సబ్ రిజిస్టర్ అధికారులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగిస్తున్నారని, ఇకనుండి చేసే రిజిస్ట్రేషన్ లను అన్ని పరిశీలించిన అనంతరమే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగుస్తుందని తెలిపారు. గతంలో ధరణిలో కొన్ని లోపాలుండడం వల్ల భూ సమస్యలు పరిష్కారం కాలేదని, ఇప్పుడు ప్రభు త్వం రూపొందించిన భూ భారతిలో వాటిని సరి చేసిందన్నారు. భూ భారతిలో రెవెన్యూ రికార్డులను సరిగ్గా మె యింటెన్ చేస్తారని, ప్రతి సంవత్సరం భూముల రికార్డుల ను తీసి ఆ ఫైళ్లను తహసీల్దార్ కార్యాలయంలో భద్రపరు స్తామన్నారు. ఇప్పుడు అమలు చేస్తున్న భూభారతిలో సై తం ఎలాంటి లోపాలున్నా తమ దృష్టికి తీసుకురావాలని కో రారు. భూమికి సంబంధించి ఏదైనా తప్పు జరిగితే సంబంధిత తహసీల్దార్ దృష్టికి తీసుకువెళ్లవచ్చని అక్కడ పరిష్కారం కాకపోతే ఆర్డీవోకు అప్పీలు చేసుకోవచ్చని అ క్కడ కూడా న్యాయం జరక్కపోతే కలెక్టర్‌కు అప్పీలు చేసు కునే అవకాశం భూభారతిలో ఉందని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు భూభారతి పోర్టల్ లో ఉన్న వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో కొత్తగూడెం ఆర్డీవో మధు, గుండాల తాసిల్దార్ ఇమాన్యుల్ , ఎంపీడీవో సత్యనారాయణ, రైతులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో నడుస్తున్నది ప్రజా ప్రభుత్వం..

## - కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే..

**ఇల్లందు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:**





రాష్ట్రంలో నడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మండలంలోని రేపల్లెవాడలో గురువారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఏర్పడ్డ అనంతరం సన్నవడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తున్నామన్నారు. దొడ్డు వడ్లకు 2,320 రూపాయలు ఇస్తున్నామన్నారు. రైతులందరూ దళారుల చేతుల్లో మోసపోకుండా ప్రభుత్వం నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవాలని సూచించారు. తద్వారా ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధరను పొందాలన్నారు. పేదలకు, రైతులకు మేలు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్నదని గుర్తు చేశారు. దేశంలోని ఏ రాష్ట్రంలో చేయని విధంగా రెండు లక్షల రూపాయల రుణమాఫీ తెలంగాణ ప్రభుత్వం చేసిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, పిఎసిఎస్ చైర్మన్ మెట్ల కృష్ణ, నాయకులు తాటి బిక్షం, కిన్నెర నరసయ్య, పోటు రవి, వల్లాల కొమరయ్య, బానోతు జింకు, కృష్ణ, శారద తదితరులు ఉన్నారు.

# గొల్లపూడిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన తహశీల్దార్



**వైరారూరల్,ఏప్రిల్17,ప్రభాతవార్త:**

వైరా మండలం గొల్లపూడి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వైరా తహశీల్దార్ చేత ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం వెంకటనర్సి రెడ్డి, ఐకెపి సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది, గ్రామ నాయకులు, రైతులు మేడూరి రామారావు, షేక్ సైదా, గోరంట్ల నాగులు, కొమరనేని శ్రీను, గుడిమెల్ల రామప్ప, వీరా, లాలయ్య, చింతల వెంకన్న, మేడూరి పద్మ, నిమ్మగగడ్డ రాజేశ్వరి, దండ్యాల క్రిష్ణవేణి, షేక్ మైబూబు, మండల రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 13 వార్డులో పోషణ పక్షోత్సవం..



**ఇల్లందు టౌన్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:**

పట్టణంలోని 13 వార్డులో గురువారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భిణీలకు శ్రీమంతాలు చిన్న పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సిడిపిఓ అరుణకుమారి, సూపర్వైజర్ రోహిణి, అంగన్వాడీ టీచర్స్, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, పలువురు గర్భిణీలు, బాలింతలు, పిల్లలు తదితరులు ఉన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధి పెంపొందించడమే లక్ష్యం

**ఇల్లెందు టౌన్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:**



సింగరేణి కోల్ బెల్ట్ ఏరియాలోని 9 పాఠశాలలు, మూడు కళాశాలలో 7500 మంది విద్యార్థులకు విద్యతోపాటు నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడం లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్టు సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ జియం. శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఇల్లెందు సింగరేణి పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరులతో సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి విద్యా సంస్థల్లో విద్యతో పాటు ఎక్స్ట్రా కర్క్యులం, కో కర్క్యులం ప్రోగ్రామ్స్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలో కొత్త కోర్సులను తీసుకొచ్చినట్లు తెలిపారు. విద్యార్థులకు ప్రత్యేకమైన శిక్షణ తరగతులను నిర్వహించి పోటీ పరీక్షల్లో సైతం రాణించే విధంగా ప్రత్యేక ఫ్యాకల్టీతో శిక్షణను అందిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో విద్యార్థులు క్రమశిక్షణతో ఉండే విధంగా ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని క్రమశిక్షణతో చదివినప్పుడే దేశానికి గొప్ప పౌరుడు అవుతాడన్నారు. వృత్తి విద్యా కోర్సుల ద్వారా విద్యార్థులు త్వరితగతిన ఉద్యోగ అవకాశం, స్వయం ఉపాధిని పొందే విధంగా శిక్షణను అందించినట్లు పేర్కొన్నారు. పాఠశాల, కళాశాలలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా విద్యార్థులకు విద్యాబోధనను అందిస్తున్నామని స్పష్టం చేశారు. జాతీయ స్థాయిలో నిర్వహించే వివిధ పోటీ పరీక్షల్లో సైతం విద్యార్థులు రాణించే విధంగా ప్రత్యేక ఫ్యాకల్టీతో శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామన్నారు. సమావేశంలో సింగరేణి కాలరీస్ నస్పూర్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, సింగరేణి కాలనీ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ టి. సంధ్యారాణి, కంప్యూటర్ సైన్స్ హెచ్ఓడి దేవకీ, అధ్యాపకులు కె. శ్రీలత, డా. కె. రాజ్యలక్ష్మి, పి. జరసిని, యం. భాగ్యమ్మ, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ తప్పనిసరి..

**ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:**

వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను కోరారు. గురువారం పట్టణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ పైన ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని, హెల్మెట్ ధరించకపోతే ఏదైనా ప్రమాదం వల్ల ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. అతివేగం, నిర్లక్ష్యంగా వాహనాలు నడపవద్దని, వాహనదారుడు లైసెన్స్ తో పాటు వాహన పత్రాలు ఉండాలని సూచించారు. హెల్మెట్, వాహన పత్రాలు లేనివారికి జరిమానా విధించడం జరుగుతుందని స్పష్టం చేశారు. అదేవిదంగా మారకద్రవ్యాలు, గంజాయి, గుట్కాలకు బానిసలై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్ఐలు సూర్యం, హాసీనా, సిబ్బంది పాల్గొన్నారు.



## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**- రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి**

**- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి**

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 17 ః



ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి అన్నారు. ఆయన గురువారం మణుగూరు సీపీఐ కార్యాలయంలో పార్టీ మండల కార్యవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పినపాక నియోజకవర్గంలో సీపీఐ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఈ ప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషి చేసినట్లు తెలిపారు. మణుగూరు అభివృద్ధిలో కీలక పాత్ర సీపీఐదే అన్నారు. వచ్చే నెలలో పార్టీ జిల్లా, మండల మహాసభలు జరగనున్నాయని, ప్రతి గ్రామంలో పార్టీ సభలు, సమావేశాలు నిర్వహించాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సీపీఐ శ్రేణులు సిద్ధం కావాలన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, జిల్లా మహిళా సమాఖ్య కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, మండల, పట్టణ కార్యదర్శులు జంగం మోహన్‌రావు, దుర్గ్యాల సుధాకర్, సర్వర్, సొందే కుటుంబరావు, గోపిశెట్టి శివయ్య, తోట రమేష్, సీతారాములు, జక్కుల రాజబాబు, సతీష్, సత్యనారాయణ, లక్ష్మయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన తహశీల్దార్

పెనుబల్లి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:



పెనుబల్లి మండలం, వి యం బంజర్ గ్రామం లో వరి కొనుగోలు కేంద్రంను గురువారం తహశీల్దార్ గంట ప్రతాప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని, రైతుల పంటకు బోనస్ ఇస్తున్న ఏకైక ప్రభుత్వం అని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో నీలాద్రిశ్వర దేవస్థానం చైర్మన్ చీకటి చిన్న నరసింహారావు, వి యం బంజర్ గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు మిట్టపల్లి కిరణ్ కుమార్, మేకతోట్టి కాంతయ్య, వంగా నిరంజన్ గౌడ్, భూక్య కమల, గ్రామ కాంగ్రెస్ నాయకులు భూక్య ప్రసాద్, గోగినేని రమేష్, భూక్య పుల్లయ్య, గంధం దుర్గయ్య, సిపిఎం నాయకులు చలమాల విఠల్ రావు,తడికమళ్ల చిరంజీవి, అంకంరావు, ఏఈఓ నరేష్, వెలుగు సిసి ప్రసాద్, వివో ధనమ్మ , గ్రామ కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన నీలాద్రిశ్వర స్వామి ఆలయ ఈవో

పెనుబల్లి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:



మండల పరిధిలో గల శ్రీ నీలాద్రిశ్వర స్వామి ఆలయ ఈవో రజనీకుమారి గురువారం సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈవో రజనీకుమారి ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నీలాద్రిశ్వర దేవస్థానం చైర్మన్ చీకటి చిన్న నరసింహారావు ,మిట్టపల్లి కిరణ్ కుమార్, కరిముల్లా, సత్తుపల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పసుమర్తి విశ్వనాద్, రామిశెట్టి శ్రీను, మనోహర్, వంగ నిరంజన్ గౌడ్, భూక్య ప్రసాద్, గోగినేని రమేష్, మేకతోటి కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్య, వైద్యంపైనే ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

**- మణుగూరు మండలంలో ప్రభుత్వ పాఠశాలలో అదనపు గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం**

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 17 ః



రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యంపైనే ప్రత్యేక శ్రద్ధపెట్టిందని, ఇందు కోసం పెద్ద ఎత్తున నిధులు ఖర్చుచేస్తుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండలం కట్టుమల్లారం గ్రామంలో రూ. 15 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ పాఠశాల అదనపు తరగతిగదులను ప్రారంభించి మాట్లాడారు. అన్ని ప్రభుత్వం పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు రాష్ట్రప్రభుత్వం కోట్లు ఖర్చుపెడుతుందన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకుని తల్లిదండ్రులకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. అనంతరం పాఠశాల అవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, ఎంఈవో స్వర్ణజ్యోతి, ఐటీడీఏ డీఈ మధుకర్, ఏఈ ఐవీఎన్ ప్రసాద్, ఎంపీవో పి. వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పిరినాకి నవీన్, శివసైదులు, మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభను జయప్రదం చేయాలి

**- ప్రతి ఒక్కరూ శక్తివంచనలేకుండా సభ విజయవంతానికి కృషిచేయాలి**

**- పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు**



మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 17 ః

ఈ నెల 27న వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్‌పార్టీ 25వ రజతోత్సవ బహిరంగసభను జయప్రదం చేయాలని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు పట్టణంలో సభకు కార్యకర్తలను తరలించడం కోసం ఆర్థిక వనరుల కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కూలి పనుల్లో భాగంగా హమాలి పనులు చేసి మాట్లాడారు. ఈ నెల 27న వరంగల్ సభ విజయవంతానికి పార్టీ కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషిచేయాలన్నారు. పినపాక నియోజకవర్గం నుంచి పెద్దఎత్తున పార్టీ శ్రేణులతోపాటు అన్ని వర్గాల ప్రజలు, అభిమానులు ఆర్టీసీ బస్సులు, కార్లు, ప్రైవేటు వాహనాలలో భారీ సంఖ్యంలో సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల, పట్టణ కన్వీనర్లు కుర్రి నాగేశ్వరరావు, కుంట లక్ష్మణ్, మాజీ జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ముత్యం బాబు, అడపా అప్పారావు, నూకారపు రమేష్, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, ప్రభుదాసు, రామకోటి, రవి, రమణ, అక్కి నర్సింహారావు, యూసఫ్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.




## 108 వాహనంలో మహిళ ప్రసవం

అశ్వారావుపేట అర్బన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:



108 వాహనంలో మహిళ ప్రసవించిన సంఘటన మండలంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. మండల పరిధిలోని దురదపాడు గ్రామానికి చెందిన కుర్సం కనకదుర్గ అనే గర్భిణీకి పురిటి నొప్పులు రావడంతో కుటుంభీకులు 108కు ఫోన్ చేశారు. దీంతో 108 వాహనం దురదపాడు చేరుకొని కనకదుర్గను తీసుకు వస్తుండగా మార మద్యలోని సున్నంబట్టి ప్రాంతం లో పురిటినొప్పులు ఎక్కువ కావడంతో 108 సిబ్బంది అయన పైలెట్ హరీష్, కృష్ణ, ఇఎంటి దీప్తి, ఆశా కార్యకర్త శోభలు వైద్య సేవలు అందించగా ఆమె వాహనంలో ప్రసవించింది.

## శారీరక, మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారం దోహదం



అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:

చిన్నారుల శారీరక, మానిసక ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతగానో ఉపయోగ పడుతుందని సూపర్‌వైజర్ పద్మావతి పేర్కొన్నారు. మండలంలోని ఆసుపాక సెక్టార్ పరిధిలోని వినాయకపురంలో గురువారం పోషణపక్షం కార్యక్రమంను నిర్వహించారు. ఇందులో భాగంగా తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉండే పోషకాహార ప్రదర్శన, చేతుల శుభ్రంపై అవగాహన, గర్భిణీలకు సీమంతపు వేడుక నిర్వహించి అనంతరం గ్రామంలో పోషకాహార ర్యాలీ జరిపారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారంతో పాటు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోషణఅభియాన్ కోఆర్డినేటర్ శ్రీకాంత్, అంగన్‌వాడీ టీచర్‌లు ప్రవీణ, సత్యవతి, శకుంతల, కృష్ణవేణి, సునీత, రుక్మిణి, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.



# నారపునేనిపల్లిలో పర్యటించిన మండల విద్యాశాఖ అధికారి

## - విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం

**వైరారూరల్,ఏప్రిల్17,ప్రభాతవార్త:** వైరా మండలం నారపునేనిపల్లిలోని ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం తల్లిదండ్రులతో రాబోయే విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్ల పెంపుదలకై మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయుని ఉమాపావని,ఉపాధ్యాయులు రాంబాబు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థులు తల్లిదండ్రుల పాల్గొని ప్రభుత్వం ముఖ్యంగా గౌరవ అడిషనల్ కలెక్టర్ కుమారి శ్రీజ సహకారంతో పాఠశాలలో జరుగుతున్న మౌలిక వసతులు అలాగే విద్యాశాఖపరంగా కల్పించేటువంటి అన్ని రకాలైనటువంటి సౌకర్యాలను గురించి వసతులను వివరించడం జరిగింది. తల్లిదండ్రులు వీటిని గమనించి రాబోయే విద్యా సంవత్సరం 2025-26కు గాను తమ పిల్లలను తప్పనిసరిగా ఈ పాఠశాలలో చేర్పించాలని తెలియజేశారు. అంతేగాక తమ తోటి చుట్టూ ప్రక్కల ఉన్న తల్లిదండ్రులకు కూడా చెప్పి ఒప్పించి వారి పిల్లలను కూడా ఈపాఠశాలలో చేర్పించడానికి పూర్తి సహకారం అందజేయాలని తెలియజేశారు. ఈ సమావేశంలో మేడబోయిన సింహాద్రి నాగరాజు, కొమ్మువరపు నరేష్, రామకృష్ణ, ఉపేందర్ వారి పిల్లలని చేర్పించడానికి అంగీకరించారు. ఈ విధంగా పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరానికి



విద్యార్థుల సంఖ్యను పెంచడానికి కృషి చేయడం జరుగుతుందని అలాగే విలువలతో కూడిన గుణాత్మకమైనటువంటి విద్యను అందించడం జరుగుతుందని తెలియజేయడం జరిగిది. ఈ సమావేశంలో కాంప్లెక్స్ప్రధానోపాధ్యాయులు డి.సత్యనారాయణ, ఎంపివో జ్యోష్న, ఏపిపిసి చైర్మన్ ఆరోగ్యం, మాజీ సర్పంచ్ సుజాత, గ్రామ పెద్దలు సత్యనారాయణరెడ్డి, వసుంధర, గ్రామపంచాయతీ సెక్రటరీ అనూష, అంగన్వాడీ టీచర్, అనిల్ శర్మ అయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలను బ్రతకనిద్దాం: స్పెషల్ ఆఫీషర్ కస్తాల సత్యనారాయణ





**వైరా,ఏప్రిల్17,ప్రభాతవార్త:** ఆడపిల్లలకు రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని ఆడపిల్లల పుట్టనిద్దాం, ఆడపిల్లలను పెరగనిద్దాం అనే నినాదంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని వైరా మండల స్పెషల్ ఆఫీసర్ కస్తాల సత్యనారాయణ అన్నారు. గురువారం వైరా మండలంలోని స్టేజిపినపాక గ్రామంలో అధికారులు మా పాపం మా ఇంటి మన దీపం పేరుతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు ఇటీవల ఆడపిల్లకు జన్మనిచ్చి దంపతులు ఇంటికి వెళ్లి ఆ ఇంటిని అందంగా అలంకరించారు. ఆడపిల్లను పుట్టనిద్దాం, పెరగనిద్దాం అనే నినాదంతో ముగ్గులు వేసి అధికారులకు స్వాగతం పలికారు. అనంతరం ఆ దంపతులను ఘనంగా శాలువాలతో సత్కరించి పూలు పండ్లు ఇచ్చి చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు, వైద్యులు హర్ష, సునీత, ఐసిడిఎస్ సూపర్వైజర్లు షేక్ బీజాన్బీ, సరిత, పార్వతి, అంగన్వాడీ టీచర్లు ఎన్.కళావతి, మంజుల కుమారి, ప్రమీల, అన్నపూర్ణ, గ్రామదీపికలు, నిర్మల, ఏఎన్ఎంలు కవిత, ఆశా వర్కర్లు, అలివేలుమంగ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగంలో రాణించటం ద్వారా ఉన్నత శిఖరాలను విద్యార్థులు అధిరోహించవచ్చు

## - జిల్లా మానిటరింగ్ అధికారి కేశవపట్నం రవి

**కామేపల్లి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :**



జిల్లా అకడమిక్ మోనిట రింగ్ అధికారి కేశవపట్నం రవి కుమార్ గురువారం కామేపల్లి మండల విద్యాశాఖాధికారి జి. వెంకట్ తో కలసి మండలం లో పలు పాఠశాలలను సందర్శిం చారు.ముచ్చర్ల జాస్తిపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8,9వ,తరగతి వి ద్యార్థులకు నిర్వహిస్తున్న స మ్మెటివే పరీక్ష 2 ను పరిశీలిం చారు.పాఠశాల విద్యాసంచా లకుల ఆదేశాల ప్రకారము పాఠశాల సౌకర్యములు వసతులకు సంబందించిన నివేదిక యుడైస్ లో వివర ముల నమోదును థర్డ్ పార్టీ వెరిఫికేషన్ కు వచ్చిన ప్రభు త్వ డైట్ కళాశాల ఖమ్మం విద్యార్థులతో కలసి ప్రత్యక్షంగా పరిశీలించారు.మండల పరిష త్ ప్రాథమికోన్నత పాఠశాల కొత్తలింగాల విద్యార్థులకు 202526



విద్యాసంవత్సర ముకు పంపిణీచేయుటకు సిద్ధం చేస్తున్న ఏకరూప దుస్తుల తయారీ నాణ్యతను స్టిచ్చింగ్ పాయింట్ వద్ద పరిశీలించారు.సరైన కొలతల తో రెండుకుట్లు వేసి దుస్తుల ను నిర్దేశించిన నమూనాలో గడువులోపు సిద్ధం చేయాలని ఆదేశించారు. పొన్నెకల్లు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 5వ,తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశములో పా ల్గొని ప్రభుత్వ ఉన్నతపాఠశా లలోనే చేరి 6వ తరగతి నుండే క్రమంతప్పకుండ పాఠశాలకు హాజరవుతూ శ్రద్ధగా చదివితే తప్పనిసరిగా జీవితంలో ఉన్న త శిఖరాలను చేరతారని అన్నారు.ఉపాధ్యాయులు అన్ని పరీక్షల ఫలితాలను ఆన్లైన్ లో ఈనెల 20 వరకు వరకు నమోదు చేసి తల్లితం డ్రులకు తదుపరి పేరెంట్స్ మీటింగ్ లో ఆన్లైన్ ప్రగతి పత్రములను అందజేసి విద్యార్థుల ప్రగతి గురించి చర్చించుటకు సిద్ధముగా సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమములో ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయు లు,కాంప్లెక్స్ రిసోర్సు పర్స న్ పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి

## - ఎంఈఓ జయరాజ్

**కారేపల్లి ఏప్రిల్ 17 ప్రభాతవార్త :**



తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని నేడు ప్రభుత్వం కార్పొరేట్ స్థాయికి దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సదుపాయాలు ఉన్నాయని మండల విద్యాశాఖ అధికారి ఏం జయరాజు అన్నారు సింగరేణి మండలం బి క్యా తండా గ్రామంలో పాఠశాల 27 వార్షికోత్సవం గురువారం నిర్వహించారు. విద్యార్థులు పూర్తిగా ఆంగ్లంలోనే కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషం. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈఓ మాట్లాడుతూప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులై ఉపాధ్యాయులున్నారని, తల్లిదండ్రులు తప్పనిసరి తమ పిల్లల ను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వ బడుల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే కాకుండా విద్యార్థులకు ఉచితంగా ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కులు అందించడం జరుగుతోందని గుర్తు చేశారు. ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని, ఏకాగ్రతతో చక్కగా చదువుకుని తల్లిదండ్రులు, పాఠశాలకు మంచి పేరు తేవాలని విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు. ఏవైనా సందేహాలు ఉంటే ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల సామర్థ్యాల పై సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం శ్యాం ప్రసాద్ పాఠశాల హెచ్ఎం వనజారాణి శోభారాణి గ్రామ పెద్దలు అజ్మీర బిచ్చ నాయక్ మాజీ గ్రామ ఉపసర్పంచ్ రాజేష్ ఏ ఏ పీ సి చైర్మన్ విజయ జీ రమేష్ వి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

## - సూపర్వైజర్ రమణ

**కారేపల్లి ఏప్రిల్ 17 ప్రభాతవార్త :** చిన్నారులు ఎదుగుదలకు ప్రతిరోజు పౌష్టికాహారాన్ని అందజేస్తే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని అంగన్వాడి సూపర్వైజర్ మోకాళ్ళ రమణ అన్నారు.పోషణాపక్షోత్సవాలలో భాగంగా గురువారం చీమలపాడు సెక్టార్ పరిధిలోనికాలనీ రేలకాయల పల్లి,గేటు రేలకాయల పల్లి, అంగన్వాడీ కేంద్రం , చీమలపాడు తల్లుల సమావేశము ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ మోకాళ్ళ రమణ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా మహిళల ఆరోగ్య రక్షణ కోసం చంటి పిల్లల ఎదుగుదల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్నాయని, అర్హులైన ప్రతిఒక్కరూ అంగన్వాడి సెంటర్ల సేవలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందాలని మహిళలకు, గర్భిణీలకు, చంటి పిల్లల తల్లులకు, చిన్నారులకు సూచించారు ప్రతి తల్లి తమ బిడ్డ ను నెలలో 1వ తేదినే బరువుతీయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లుఅంగన్వాడీ టీచర్స్ .సుజాత,శిరోమణి, ఆశా కార్యకర్త ఈశ్వరీ, ఐకెపి సభ్యులు. సరోజ తదితరులుపాల్గొన్నారు.

# తప్పుడు ర్యాంకులతో తల్లిదండ్రులను మోసగిస్తున్నారు..

## - ఎంఈఓకి ట్రస్మా వినతిపత్రం

సత్తుపల్లి ఏప్రిల్ 17 (ప్రభాతవార్త :



సత్తుపల్లిలో తమవి కార్పొరేట్ స్కూల్స్ అని చెప్పుకునే వారు విజయవాడ, గుడివాడ తదితర ప్రాంతాల్లో 10వ తరగతి చదువుతున్న మెరిట్ విద్యార్థులను తీసుకు వచ్చి పదవ తరగతి పరీక్ష రాయించి ఆ ర్యాంకులు తమ గొప్పగా ప్రచారం చేసుకుంటూ తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని గురువారం ట్రస్మా (తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ) ఆధ్వర్యంలో యాజమాన్యాలు, ఉపాధ్యాయులు సత్తుపల్లి ఎంఈఓ రాజేశ్వరరావుకు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ గుర్తింపు లేని శ్రీ చైతన్య స్కూల్ పేరి టఅడ్మిషన్లు తీసుకుంటూ తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో అనేక బ్రాంచీలు కలిగిన కార్పొరేట్ పాఠశాల వారు తమకు ఇతర బ్రాంచీలలో వచ్చిన ర్యాంకులను స్థానిక బ్రాంచ్ పేరిట ముద్రించిన కరపత్రంలో ప్రచురించి అవి తమ గొప్పగా తప్పుడు ప్రచారం చేస్తూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులను మోసగిస్తున్నారని ఆరోపించారు. పాఠ్య పుస్తకాలు, ఇతర మెటీరియల్ ఎమ్మార్పీ రేట్లు లేకుండా ముద్రించి నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తూ ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్నార అని వారు ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా టాలెంట్ టెస్ట్ లు, అడ్మిషన్ టెస్టు నిర్వహిస్తూ , విద్యార్థుల సామర్థ్యానికి మించిన పరీక్షలు పెడుతూ బదనాం చేస్తున్నారని అన్నా రు . విద్యార్థులను క్లాసులో వదిలేసి ఉపాధ్యాయులను ఎండ, వాన ,రాత్రి అని కనికరం చూపకుండా అడ్మిషన్ల కోసం ఇళ్ల వెంట తిప్పుతున్నారు . అడ్మిషన్లు తెస్తేనే ఉద్యోగం ఇస్తామని టీచర్లను వేధిస్తున్నారు. ఈ అంశాలపై విచారించి చర్య తీసుకోవాల్సిందిగా ఎంఈఓ రాజేశ్వరరావుకు తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి నాయుడు వెంకటేశ్వరరావు ఆ సంఘం సత్తుపల్లి డివిజన్ అధ్యక్షుడు పసుపులేటి నాగేశ్వరరావు, ఎం ప్రభాకర్ రెడ్డి ప్రైవేట్ పాఠశాలల బాధ్యులు, పాఠశాలల ఉపాధ్యాయులు వినతిపత్రం అందజేశారు. దీనిపై విచారించి చర్య తీసుకుంటానని రాజేశ్వరరావు వారికి హామీ ఇచ్చారు.

# నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ గాంధీ పేర్లను చేర్చడం అప్రజాస్వామికం

కల్లూరు, ఏప్రిల్ 17, (ప్రభాతవార్త:

నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ , రాహుల్ గాంధీ పేర్లను చేర్చడం అప్రజాస్వామికం అని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం కల్లూరు పట్టణం లో నల్ల జెండాలతో నిరసన తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వ్యవస్థలను శాసిస్తుంది అన్నారు. స్వయం ప్రతిపత్తి గల సంస్థలను తమ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటూ, ఆ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తుంది అన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను చేర్చడం వారి రాజకీయ స్వార్థమేనని స్పష్టమవుతుంది అన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పొడిచే మోడీ ప్రభుత్వ చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాల్సి న అవసరం ఉన్నది అన్నారు. ఈడీ, సీబీఐ లాంటి సంస్థల ద్వారా కేసుల నమోదుతో ప్రతిపక్ష పార్టీ నేతలను బెదిరిస్తూ గొంతు నొక్కాలని చూస్తుంది అన్నారు. ఇది ఎల్లకాలం నడవదని, కాంగ్రెస్ పార్టీ సైనికులుగా మనందరం మోడీ ప్రభుత్వ చర్యలపై పోరాటం చేయాలి అని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం ప్రభాకర్ చౌదరి, సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రరావు, కల్లూరు మండల, కల్లూరు పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# అంగన్వాడి కేంద్రాల్లో పోషణ పక్వాడ్ పక్షం కార్యక్రమాలు...

## - గర్భిణీలు బాలింతలకు ఆరోగ్య జాగ్రత్తలు వివరిస్తున్న సిడిపిఓ

సత్తుపల్లి ఏప్రిల్ 17 (ప్రభాతవార్త :



పోషణ పక్వాడ పక్షం కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అన్ని అంగన్వాడి కేంద్రాల్లో ఈ నెల 22 వరకు వైద్య ఆరోగ్య శాఖ పంచాయతీ అధికారులు భాగస్వామ్యంతో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వ ఇస్తున్నారు. సరైన పోషణ ఆరోగ్య తెలంగాణ నినాదంతో పోషకాహారం అందేలా అవగాహన కల్పిస్తు ఇప్పటివరకు 172 అంగన్వాడీ కేంద్రాల్లో రోజుకో రకం ఆరోగ్యమే లక్ష్యమని అన్ని అంగన్వాడి కేంద్రాల్లో ప్రతిజ్ఞ రూపంలో ఆహార ప్రదర్శనలు ర్యాలీలు ద్వారా ఏ ఇంటిలోనూ ఏ గ్రామంలోనూ ఏ ఒక్కరిలోనూ పోషకాహార లోపం ఉండకూడదని ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని ఎన్ కనకదుర్గ అవగాహన కల్పిస్తున్నారు. సత్తుపల్లి ప్రాజెక్టు పరిధిలోని కిష్టారం, గ్రామపంచాయతీ , బేతుపల్లి, గ్రామపంచాయతీ, అయ్యగారు పేట, జలగం నగర్, లలో గురువారం ప్రాజెక్టు అధికారిని కనకదుర్గ ఆయా సెక్టార్ల సూపర్వైజర్ల ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం ఏర్పాటు చేసి స్కూల్ విద్యార్థినీ విద్యార్థులతో మహిళలతో పోషణ పక్వాడ, ప్రతిజ్ఞ, చేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన వేడుకలు, అక్షరాభ్యాసాలు , గర్భిణీ స్త్రీలకు సీమంతాలు, నిర్వహించి గర్భిణీలతో గర్భిణీ సమయంలోనే సరైన పోషకాహారం తీసుకుంటేనే మంచి బిడ్డకు జన్మనిస్తారని తల్లులకు వచ్చిన మహిళలకు కనకదుర్గ అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్లు రజిని, గంగాజలం, మహాలక్ష్మి, సుజాత,టీబీ కోఆర్డినేటర్ ప్రసాదు, పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ హెల్త్ డిపార్ట్మెంట్ , ఎం ఎల్ హెచ్, పి ప్రసన్న ,అంగన్వాడీ టీచర్లు, కృష్ణకుమారి, కమల మాధవి, జ్యోతి, పద్మావతి, షకీనా నిర్మల ఎలిజిబెత్ స్కూల్ టీచర్స్ హాజరైనారు.




# కిష్టారం ఓసి లో ఈద్ మిలప్ వేడుక..

సత్తుపల్లి ఏప్రిల్ 17 (ప్రభాతవార్త:




మండల పరిధిలోని కిష్టారం ఓపెన్ కాస్ట్ లో ప్రాజెక్ట్ అధికారి ఎం.వి నరసింహారావు ఆధ్వర్యంలో గురువారం ఈద్ మిల ప్ వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాఖ్యాత బషీర్ ఈద్ యొక్క సందేశాన్ని ఉద్యోగులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సముద్రాల సుధాకర్ ఐ ఎన్ టి యు సి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ మేనేజర్ బుడగం రామకృష్ణ ఏఐటియుసి ఫిట్ సెక్రెటరీ కిషోర్ ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీ బాలాజీ ఇంజనీర్ వరప్రసాద్ అడిషనల్ మేనేజర్ బాబు రక్షణ అధికారి గోపి కిషోర్ ఉద్యోగులు హాజరైన వారిలో ఉన్నారు.




# జే.వి.ఆర్ సి.హెచ్.పి లో డస్ట్ నియంత్రించండి..

## - ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ రజాక్

సత్తుపల్లి ఏప్రిల్ 17 (ప్రభాతవార్త :



సత్తుపల్లి జే.వి.ఆర్ సి.హెచ్.పి లో డస్ట్ నియంత్రణ చర్యలు చేపట్టాలని, అలాగే ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఐఎన్టీయూసీ బృందం డీ.జీ.ఎం సోమశేఖర్ ను గురువారం కలిసి ఉద్యోగుల పలుసమస్యల పై చర్చించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణిలోనే అత్యధికంగా బొగ్గు రవాణా చేస్తున్న జే.వి.యర్ సి.హెచ్.పి ఉద్యోగులకు ఇన్సెంటివ్ ఇవ్వాలని అదేవిధంగా జే.వి.ఆర్ సి.హెచ్.పి లో ఐ.ఈ.డి నామ్స్ ప్రకారం మ్యాన్ పవర్ సర్దుబాటు చేయాలని కోరారు. యాక్టింగ్ ప్రకారం ఉద్యోగులకు పదోన్నతి కల్పించాలని ఉద్యోగులకు మౌలిక సదుపాయాలు లేక ఇబ్బంది పడుతున్నారని ముఖ్యంగా పిట్ హెడ్ బాత్రూంలు , బైక్ పార్కింగ్ షెడ్ , ఆఫీస్ స్టాఫ్ ఫర్నిచర్ , క్యాంటీన్ ఫర్నిచర్ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఉద్యోగులకు రెస్ట్ హాల్స్ సౌకర్యం మరియు లాకర్ సదుపాయం కల్పించాలని ఉద్యోగులను సైలో బంకర్ నుండి సి.ఆర్.సి తీసుకెళ్ళుట కొరకు కన్వెనెన్స్ వాహనాలను సర్దుబాటు చేయాలని కోరారు. సైలో బంకర్కు సంబంధించిన లిఫ్ట్ ను వెంటనే మరమ్మతులు చేపించాలని, సింగరేణిలో సుదీర్ఘకాలం పనిచేసిన ఉద్యోగులను ఘనంగా రిటైర్మెంట్ సన్మానం చేయుటకు ఓపెన్ స్టేజ్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రెటరీ తీగల క్రాంతికుమార్ , బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీలు రిషీశ్వరరావు, సీతారామరాజు, బాలాజీ ( ఫిట్ సెక్రెటరీ, కిష్టారం ఓసి ), కోటేశ్వరరావు ( ఇన్చార్జి ఫిట్ సెక్రెటరీ, జే.వి.ఆర్ ఓసి ), నాయకులు రామకృష్ణ, రమేష్, వెంకన్న, నాగేందర్ రావు, వెంకటేశ్వర్లు, నవీన్, రత్నాకర్, మురళి, రమేష్, నగేష్, మోహన్ ఇతర ముఖ్య నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రయాణికులకు తగ్గట్టు బస్సులు నడుపుతున్నాం

## - ఖమ్మం ఆర్ఎం సరిరామ్

సత్తుపల్లి ఏప్రిల్ 17 (ప్రభాతవార్త :



ఖమ్మం రీజనల్ పరిధిలో ప్రయాణికుల రద్దీకి తగ్గట్టుగా బస్సులను నడుపుతున్నట్లు ఖమ్మం రీజనల్ మేనేజర్ ఏ సరీరాం అన్నారు. గురువారం సత్తుపల్లి డిపోను రీజనల్ మేనేజర్ ఏ. సరిరాం తనిఖీ చేశారు. డిపో పారామీటర్ల అభివృద్ధి కోసం తీసుకోవలసిన చర్యలపై వారు తగిన సూచనలు మరియు సలహాలు అందించారు. సత్తుపల్లి డిపో నుండి ప్రతిరోజు ఉదయం మూడు ఏసీ బస్సులు రాత్రి మూడు ఏసీ బస్సులు హైదరాబాదుకు నడుపుతున్నట్లు ఆయన తెలిపారు. ఖమ్మం నుండి నాన్ స్టాప్ హైదరాబాద్ ఏసీ బస్సులు నడపడం వలన 53 ఓ ఆర్ పెరిగినట్లు ఆయన వివరించారు. మహాలక్ష్మి స్కీం కింద ఖమ్మం రీజనకు 21 బస్సులు కొత్తవి వచ్చినట్లు ఆర్ ఎం సరిరామ్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి , అసిస్టెంట్ మేనేజర్ పి. విజయ శ్రీ , అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ చిలువేరు సాహితి, ఏడీసీలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు

## తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ రికార్డులే లేనప్పుడు.. సమస్యలు ఎలా పరిష్కరిస్తారు

### -భూ భారతి పైలెట్ ప్రాజెక్ట్ సదస్సులో రైతులు ప్రశ్నలు

**నేలకొండపల్లి, ఏప్రిల్ 17 ప్రభాతవార్తః**



2007లో నేలకొండపల్లి తహసీల్దార్ కార్యాలయంలో ప్రమాదవశాత్తు రెవెన్యూ రికార్డుల రూమ్ దగ్ధమైతే రైతుల భూములకు సంభందించిన ఆనవాళ్ళు గల్లంతై ఏళ్ళు గడుస్తున్నా నేటికి సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని, అసలు రికార్డులే లేనప్పుడు భూ భారతి ద్వారా రైతుల సమస్యలను ఎలా పరిష్కరిస్తారని గురువారం నేలకొండపల్లి లోని వాసవి భవన్ నందు రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్ట్‌గా అమలు చేస్తున్న భూ భారతి సదస్సులో పలువురు రైతు నాయకులు అధికారులను ప్రశ్నించారు. జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డాక్టర్ శ్రీజ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో సిపిఎం పార్టీకి చెందిన రైతు నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, కేవి రామిరెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, రైతు ప్రతినిధులు అవినేని శేషయ్య, ఏలూరి హనుమంతరావు, కమదన ప్రవీణ్, ఉన్నం వెంకయ్య, దండా సూర్యనారాయణ, దేవసహాయం మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని మారినా భూభారతి చట్టాలు ఎన్ని చేసినా రైతుల సమస్యలు పరిష్కారంకు నోచుకోవడం లేదని ఆవేదన చెందారు. గ్రామ రెవెన్యూ రికార్డులు, ప్రభుత్వ భూముల పట్ల రెవెన్యూ అధికారులకు అవగాహన లేకుండా పోయిందని వారు అన్నారు. రెవెన్యూ అధికారులలో చిత్తశుద్ది కొరవండిందని వారు అన్నారు. గ్రామాలలో భూమి ఒకరి స్వాధీనంలో ఉంటే టైటిల్ డీడ్ మరొకరి పేరుతో ఉంటుందన్నారు. ఒక రైతుకు ఎకరం భూమి ఉంటే అందులో కొంత భాగం వరకు పాసుబుక్ రాగా మరికొంత భూమి పెండింగ్‌లో ఉంటుందన్నారు. ఇనాం భూములలో కొందరికి పట్టాలు ఇచ్చారు, మరి కొందరికి ఇవ్వలేదన్నారు. భూదాన్ భూములలో కొందరికి పట్టాలు ఇచ్చారు, మరి కొందరికి ఇవ్వలేదని వారు చెప్పారు. గ్రామ స్దాయి నుంచి మండల స్దాయి వరకు ఉన్న రైతుల భూములకు డిజిటల్ సర్వే చేసి ఇస్తే బాగుంటుందని రైతులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్ద చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్‌డివో నర్సింహరావు, వ్యవసాయశాఖ సహయ సంచాలకులు సరిత, ప్రత్యేక తహసీల్దార్ తఫజ్జుల్ హుస్సేన్, నేలకొండపల్లి మండల తహసీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు, ఎండిడివో యం.యర్రయ్య, డిప్యూటి తహసీల్దార్ సయ్యద్ ఇమ్రాన్, ఆర్ఐలు అల్లం రవికుమార్, ఆలస్యం మధుసూదన్‌రావు, మండల వ్యవసాయ అధికారిణి ఎం.రాధ, నేలకొండపల్లి గ్రామ పంచాయతీ కార్యాదర్శి పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూ భారతి చట్టం

### -జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ వెల్లడి

**నేలకొండపల్లి, ఏప్రిల్ 17 ప్రభాతవార్తః**





రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూ భారతి చట్టం అని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి లోని వాసవి భవన్ నందు రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్ట్‌గా అమలు చేస్తున్న తెలంగాణ భూ భారతి చట్టం (భూమి హక్కుల రికార్డు చట్టం)-2025 అవగాహన సదస్సును అదనపు కలక్టెర్ పి.శ్రీనివాసరెడ్డితో కలిసి నిర్వహించారు. ఈ సందర్బంగా జరిగిన భూ భారతి అవగాహన సదస్సులో ముఖ్యఅతిధి జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ ప్రజల కోసం ప్రత్యేకించి రైతులకు వారి భూములకు భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టంను తీసుకువచ్చిందని ఆమె చెపా ్పరు. ధరణి పోర్టల్‌లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూ భారతి చట్టం ద్వారా దొరుకుతుందని ఆమె అన్నారు. భూములకు సంభందించిన సమస్యల పై రైతులు మీ సేవలో లాగే ధరఖాస్తు చేసుకోవచ్చునని, ఏదైనా సమస్య పరిష్కారానికి ధరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ధరణిలో వ్యవసాయ సబ్ డివిజన్ పై ఎలాంటి ప్రస్తావన లేదని, భూ భారతి చట్టంలో సబ్ డివిజన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూ భారతి చట్టం లోని నిభందనల ప్రకారం రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఇక పై బ్యాంక్ రుణాలకు వెళ్ళినప్పుడు భూములకు సంభందించిన కాగితాలను సమర్పించాల్సిన అవసరం లేదని, భూభారతి పోర్టల్‌లో నమోదైన రికార్డుల ఆధారంగానే బ్యాంక్ రుణాలు ఇస్తారని ఆమె చెప్పారు. భూ భారతి చట్టం ద్వారా భూములకు సంభందించిన అవినీతిని అరికట్టి రెవెన్యూశాఖను బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందని ఆమె అన్నారు. జిల్లా స్దాయిలో అన్ని మండలాలలో భూ భారతి చట్టం పై అవగాహన కార్యక్రమాలకు కార్యాచరణ చేసామని ఆమె తెలిపారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్ద చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ భూవివాదాల పరిష్కారానికి భూ భారతి చట్టం ఎంతో ఉపయోగపడుతు ందని ఆయన చెప్పారు. అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ భూ భారతి చట్టం లోని సెక్షన్‌లు, వాటి వివరాల పై రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా పలువురు రైతులు అడిగిన సమస్యలు, సందేహాలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్‌డివో నర్సింహరావు, వ్యవసాయశాఖ సహయ సంచాలకులు సరిత, ప్రత్యేక తహసీల్దార్ తఫజ్జుల్ హుస్సేన్, నేలకొండపల్లి మండల తహసీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు, ఎండిడివో యం.యర్రయ్య, డిప్యూటి తహసీల్దార్ సయ్యద్ ఇమ్రాన్, ఆర్ఐలు అల్లం రవికుమార్, ఆలస్యం మధుసూదన్‌రావు, మండల వ్యవసాయ అధికారిణి ఎం.రాధ, నేలకొండపల్లి గ్రామ పంచాయతీ కార్యాదర్శి పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు నాచేపల్లి గ్రామంలో జరిగిన భూ భారతి రెవెన్యూ సదస్సుసు జిల్లా ఇంచార్జ కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ ప్రారంభిస్తూ భూ భారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ సదస్సులో భూ సమస్యలకు సంభందించి రైతులు అందచేసిన 113 ధరఖాస్తులు స్వీకరించి, రసీదులను అధికారులు అందచేసారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసి పాలేరు నియోజకవర్గం ఇంచార్జ అధికారి ఎం.రాజేశ్వరి, ఖమ్మం ఆర్‌డివో నర్సింహరావు, నేలకొండపల్లి మండల తహసీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు, ఆర్ఐ ఆలస్యం మధుసూదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## టిఎంఎల్ మేళాను ప్రారంభించిన ఎంఇవో

**నేలకొండపల్లి, ఏప్రిల్ 17 ప్రభాతవార్తః**



రాజేశ్వరపురం లోని ప్రభుత్వ పాఠశాల నందు టిఎంఎల్ మేళాను గురువారం నేలకొండపల్లి ఎంఇవో బి.చలపతిరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.నాగేశ్వరరావు, కాంప్లెక్స్ ఇన్‌చార్జ్ హెడ్మాస్టర్ ఆదిత్య, పాఠశాలల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, విద్యార్దులు పాల్గొన్నారు.




## దండి భాస్కర్ ఆశయ సాధనకు పునరంకితమవుదాం

### - సిపిఐ రాష్ట్ర నేతలు మొహమ్మద్ మోలానా, జమ్ముల జితేందర్ రెడ్డి

### - ఏదులాపురంలో ఘనంగా 9వ వర్ధంతి వేడుకలు

### - కన్నీటి పర్యంతమైన కుటుంబ సభ్యులు

**ఖమ్మం రూరల్, ప్రభాతవార్త:**



సిపిఐ నేత... సీనియర్ జర్నలిస్ట్ అమరజీవి దండి భాస్కర్ ఆశయ సాధనకు పునరంకితమవుదామని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మోలానా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి అన్నారు. గురువారం ఏదులాపురం మునిసిపాలిటీ పరిధిలోని ఎదులాపురం లో గల ఆయన స్మారక స్తూపం వద్ద 9 వ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. తొలుత అక్కడ ఏర్పాటు చేసిన అరుణ పతాకాన్ని మొహమ్మద్ మోలానా ఆవిష్కరించారు. అలాగే రెండు నిమిషాలు మోనాన్ని పాటించారు. ఈ సందర్భంగా చెరుకుపల్లి భాస్కర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడారు... ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నేతగా పనిచేసిన క్రమంలోనే ఎంతో దూకుడుగా ఉండేవారన్నారు. ఎవరైనా ఏఐఎస్ఎఫ్ పట్ల కక్ష పూరిత భావన కనబరిచి, నేతలపై దాడులకు పాల్పడితే వారిని తిప్పి కొట్టే వారన్నారు. అక్కడి నుంచి మొదలుపెట్టిన తన దూకుడు స్వభావానికి తోడైన కలంతో... ప్రజా సమస్యలపై అధికారులను కదిలించి పేదలకు అండగా నిలిచారన్నారు. అలాగే తను నమ్మిన ఎర్ర జెండా రెపరెపల కోసం నిరంతరం సైనికుడిలా పనిచేశారన్నారు. ఈ నేపథ్యంలో భాస్కర్ తన సాయం కోరి వచ్చిన ప్రతి ఒక్కరికి ఓ పవర్ సెంటర్ల తమ సమస్యను పరిష్కరించే దిక్సూచిగా కనిపించారన్నారు. తను చనిపోతున్నానని తెలిసినప్పటికీ అధైర్య పడకుండా తన దగ్గరకు వచ్చిన వారికి ధైర్యం చెబుతూ ఎర్ర జెండా నే మన అండ అని ఎప్పటికీ రెపరెపలాడేలా కృషి చేయాలని తన మాటలను పలికే వారన్నారు. అంతటి కమిట్మెంట్ కలిగిన క్రియాశీలకమైన ఓ గొప్ప వ్యక్తిని కోల్పోవడం బాధాకరం అన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషిచేసినాడే మనం ఇచ్చే ఘనమైన నివాళి అవుతుందని పేర్కొన్నారు . ఇందులో భాగంగా వక్తలు ప్రసంగిస్తుండగా ..తల్లి నారాయణమ్మ, అన్నయ్య దండి సురేష్, తమ్ముడు దండి రంగారావు, కుటుంబ సభ్యులు అభిమానులు ఒక్కసారిగా కన్నీటి పర్యంతమయ్యారు . అనంతరం పలు కుటుంబాలు సిపిఐ పార్టీలో చేరాయి.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ (అన్నయ్య), కార్యవర్గ సభ్యులు షేక్ జానీ మియా, ఎర్ర బాబు , సిద్ధినేని కర్ణ కుమార్, అజ్మీరా రామ్మూర్తి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు పుచ్చకాయల కమలాకర్, ఉన్నం రంగారావు , కృష్ణమూర్తి, ఐ ఏ ఎల్ జిల్లా కార్యదర్శి ఓరుగంటి శేషగిరి, ఐజేయు జిల్లా కార్యదర్శి ప్రజాపక్షం బ్యూరో ఇంచార్జ్ ఏనుగు వెంకటేశ్వరరావు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు మోహన్ రావు గాదె లక్ష్మీనారాయణ, మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ , రైతు సంఘం నాయకులు పాసంగుల చంద్రరావు, మాజీ ఎంపీపీలు మేళ్లచెరువు లలిత, సైదులు, రిపోర్టర్లు వెంకటేశ్వర్లు , యాస లక్ష్మారెడ్డి, తూమాటి గురుమూర్తి , జక్కంపూడి కృష్ణ, బి. అశోక్, కామల్ల వెంకట్ , తీగల నాగరాజు, సీనియర్ సబ్ ఎడిటర్ షాబాద్ కరుణాకర్ రెడ్డి, ఫ్రీ లాన్స్ రిపోర్టర్ భాస్కర్ మిత్రుడు రామిశెట్టి విజేత, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిఆర్ఓ ఇస్మాయిల్, జిల్లా కాంగ్రెస్ నాయకులు అంబటి సుబ్బారావు, సురేష్ నాయక్, పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ ప్రద్యుమ్నాచారి తదితరులు పాల్గొన్నారు.

# అవకాశాలను అందిపుచ్చుకుంటున్న వలస కూలీలు

**- ప్రతీ పనిలోనూ ఉత్తరాది వారే...**
**- ఉమ్మడిజిల్లాలో సుమారు 15 వేల మందికి పైగా**
**- నిర్మాణ, వ్యవసాయ, హమాలీ, గ్రానైట్ పరిశ్రమల్లో అధికం**
**- వలస కూలీలకు అనువుగా భద్రాద్రి జిల్లా**

కొత్తగూడెం, ఏప్రిల్ 17 - ప్రభాతవార్త:

"కాలం మారింది... జనాభా పెరిగారు.. అవసరాలు పెరిగాయి... అదే విధంగా ఖర్చులు కూడా పెరిగాయి... అయితే స్థానికంగా దొరికే పనులను చేసుకుంటూ కుటుంబ పోషణ చేయడం భారంగా మారుతుందని చాలా మంది మహానగరాలు, పెద్ద పెద్ద పట్టణాలకు పరుగులు తీస్తున్న తరుణంలో... మనకు తెలియని ఒక ట్రెండ్‌ని పరిచయం చేస్తూ... తమకు వచ్చిన కళ... ఎంతో అనుభవంతో చేసే పనితోనే వలస కూలీలు ఉపాధిని పొందుతున్నారు. ఇప్పుడు అదే ట్రెండ్ అయిపోయింది... స్థానికంగా ఉండే వారంతా ఇక్కడే ఉంటే ఖర్చులకు కూడా జీతం సరిపోవడం లేదని హైదరాబాద్‌కు పరుగులు పెరుడుతుంటే ఉత్తరాదిలే ఉండే వారు మాత్రం మన ప్రాంతాలకు వచ్చి జీవనోపాధి పొందుతున్నారు. ఇప్పుడు ఎక్కడ చూసినా, ఏ మారుమూల మండలానికి వెళ్లినా కానీ ఖచ్చితంగా అక్కడ రాజస్తాన్, కోల్‌కత్తా ప్రాంతాల నుంచి వచ్చిన వారు చిన్న టీ స్టాల్ అయిన నడిపించుకుంటూ జీవనోపాధి పొందడం మనం చూస్తూనే ఉంటాం... వారికి మన ఊళ్లలో ఉపాధి లభిస్తుంటే.. మనకు మాత్రం ఎందుకు లభించడం లేదనే ప్రశ్నలు అందరూ వేసుకుంటే వలసలు అనేవి ఎక్కువగా ఉండవని పలువురు చెప్పుకుంటున్నారు.

**- అవకాశాలను అందిపుచ్చుకుంటున్న వలస కూలీలు...**

ప్రతి పనిలోనూ ఉత్తరాది కూలీలే ఇప్పుడు తారస పడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3.20 లక్షల మంది ఉత్తరాది కూలీలునిర్మాణ, వ్యవసాయ, హమాలీ, గ్రానైట్ పరిశ్రమల్లో అధికం ఇక్కడే స్థిరపడేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. అయితే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సుమారు 15 వేల మందికి పైగా వలస కూలీలు వచ్చి ఇక్కడే స్థిరనివాసం ఏర్పాటు చేసుకొని జీవనోపాధి పొందుతున్నట్లు సర్వేలో తెలుస్తోంది. "ఊరు మనదిరా.. ఈ వాడ మనదిరా" అని పాడుకున్న పాటకు అర్థం మారిపోతోంది. ఒకప్పుడు గ్రామాల్లో పనులన్నీ ఆ గ్రామస్తులే చేసుకొనేవారు. ఏ చిన్న పని అయినా సరే అందరూ కలిసి చేసుకొని వేరే ఊరు వారు కూడా తమ ఊరిలో పనులకు రాకుండా తమ పనులు తామే చేసుకునే వారు. కానీ ఇప్పుడు బయట కూలీలు లేకపోతే పనులే జరగని రోజుల్లోకి వచ్చేశాం. ఇప్పుడు ఊరు మాత్రమే మనది.. పనిచేసేవారంతా పరాయివారు ఉంటున్నారు. తెలంగాణలో ఏ మూలకు వెళ్లినా కూలీలంతా ఉత్తరాదివారే కనిపిస్తున్నారు. ఉచిత విద్య, వైద్యం, మెరుగైన సాగునీరు. రహదారులు. సంక్షేమ పథకాలు, రియల్ బూమ్, సాఫ్ట్వేర్ పరిశ్రమ, మంచి వేతనాలు, కంచన్ గా ఆందే పింఛన్లతో తెలంగాణ ప్రజల జీవన ప్రమాణాలు పెరగటంతో వారు గతంలో చేసినట్లుగా కూలీ పనులకు వెళ్లటం తగ్గించారు. ఈ అవకాశాన్ని ఉత్తరాది రాష్ట్రాల కూలీలు ఒడిసి పట్టుకుంటున్నారు. ఉత్తరాదితో పోల్చితే దక్షిణాదిన కూలీ రేట్లు అధికంగా ఉండటం, దీంతో



పాటుఇక్కడ మెరుగైన ఉచిత వైద్యం, మంచి రవాణా సదుపాయాలు ఉండటంతో వేలాది కుటుంబాలు దక్షిణాది బాట పడుతున్నాయి.

**- ప్రతీ పనిలోనూ ఉత్తరాది వారే...**

ప్రతి పనిలోనూ ఉత్తరాది కూలీలే ఇప్పుడు తారస పడుతున్నారు. హమాలీలు ఉత్తరాది వారే కావడం, రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాద్ నిర్మాణ రంగంలో, ఉత్తరాది వారి పాత్రే కీలకం అయింది. కరోనా సమయంలో వారి కోసం ఏకంగా ప్రత్యేక రైళ్లు చేయాల్సి వచ్చిందంటే, ఉత్తరాఇ కుటుంబాలు ఏ స్థాయిలో అక్కడ పనిచేస్తున్నాయో అర్థం చేసుకోవచ్చు. కొంతకాలంగా గ్రామాల్లో కూలీలుగా కూడా బిహార్, మధ్యప్రదేశ్, ఒడికా వలస కార్మికులే ఉన్నారు. కాంట్రాక్టర్లకు వీరంటేనే ప్రీతి. ఉత్తరాది కూలీలు తక్కువ కూలీకి కూడా పనిరేస్తుండటంతో కాంట్రాక్టర్లు స్థానిక



లేటర్ కంటే వీరివైపే మొగ్గు చూపుతున్నారు. వీరు ఎక్కువగా సెలవులు పెట్టరు. రోజుకు 10 గంటల వరకు పనిచేస్తారు. భోజనం, సిగరెట్లు టీ, కాఫీఇచ్చేస్తే సరిపోతుంది. ఉత్తరాది వలస కూలీలు మాట మీద నిలబడే వారు. ఎందుకంటే గ్రామాల్లో రైతుల మిర్చి తోటలను కోసేందుకు కూడా వీరే వస్తుంటారు. వారు చెప్పినట్లు ఆ రైతు తోట మొత్తం పూర్తి అయ్యేంత వరకు ఎంత ఎండ ఉన్నా కానీ వారు పనులు చేస్తూనే ఉంటారు. స్థానికంగా ఉండే కూలీలు మోసం చేస్తారేమో కానీ వారు మాత్రం మాటంటే మాటే. అందరూ ఒకేసారి వచ్చేసి రెండు మూడు నెలలు ఇక్కడే ఉండి రైతుల మిర్చి తోటలను కోతకోసి మరి వెళ్లిపోతారు. సదరు రైతు లేకపోయినా కానీ వారే దగ్గరుండి తమ తోటలా భావించి కోత కోయడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తుంది.

**- ఏ పనైనా చేయడానికి సిద్ధమే...**

వారు చేసే పని ఏదైనా సరే దానిని చేయడానికి సిద్ధమవుతారు. అసలు పని చిన్నదా పెద్దతా అని కూడా ఆలోచించారు. తమ ప్రాంతాల్లో ఎక్కువగా ఉపాధి అవకాశాలు లేకపోవడంతో మన ప్రాంతానికి వచ్చే వారంతా ఇబ్బందులు పడకుండా ఉపాధిని పొందుతున్నారు. స్థానికంగా ఉండే వారు ఎక్కువ కూలీ డిమాండ్ చేయడం, వలస కూలీలు మాత్రం తక్కువ కూలీలకు ఎక్కువ గంటలు పని చేయడంతో రైతులు, చిన్న చిన్న పరిశ్రమల వారు వలస కూలీలకే ఎక్కువగా పని చూపిస్తారు. తక్కువ కూలీకే ఎక్కువ సమయంలో తమ పనులు మరింత త్వరగా అయిపోతున్నాయంటూ వారు చెప్పకనే చెప్తున్నారు. రాష్ట్రంలో ఇప్పుడు వీరు లేని రంగం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా రమారమి 3.20 లక్షల మంది ఉత్తరాది కూలీలు తెలంగాణలో వివిధ రకాల పనుల్లోనిమగ్నమయ్యారు..ప్రతి రంగంలోనూ వారే..గత రెండు దశాబ్దాలలో తెలంగాణ పరిస్థితులు మారాయి. ఉచిత విద్య, మంచి వేతనాలు, పెరుగుతున్న ఉపాది అవకాశాలు, పారిశ్రామికీకరణతో ఇక్కడి ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయి. దీంతో కూలీ పనులకు వెళ్లటం మానేశారు. ముఖ్యంగా హమాలీ, నిర్మాణ రంగాల్లో స్థానిక కూలీలు 30 మంది కూడా లేరు. బ్రతుకు దెరువు కోసం తమ ప్రాంతాలను విడిచి వచ్చిన వారంతా ఇక్కడ మంచిగా సెటిల్ అవుతున్నారు. చిన్నచిన్న షాపులను ఏర్పాటు చేసుకొని వాటిపై వచ్చే ఆదాయంతోనే వారు జీవనం సాగిస్తున్నారు.

**- వేలల్లో వేతనాలు పొందుతున్న వలస కూలీలు...**

ఒకటి కాదు.. రెండు కాదు... మొత్తం అన్ని రకాల పనుల్లో ఇప్పుడు ఉత్తరాది వలస కూలీలే కనిపిస్తున్నారు. పట్టణంలోని హెయిర్ సెలూన్లు, బేకరీ షాపులు, నూడిల్స్ పాయింట్లు, పానీపూరీ, ఐస్‌క్రీం బండ్లు, పాన్ షాపులు, టీ స్టాల్స్, మగ్గం వర్క్స్, ఫ్యాన్సీ షాపులు, చిన్నచిన్న బట్టల షాపులు, ఎలక్ట్రికల్ షాపులు, హోల్‌సేల్ రీటైల్ వ్యాపారాలు ఇలా అన్ని రకాలుగా వారు పనులు చేసుకుంటూ జీవనోపాధిని పొందుతూన్నరు. ఇక్కడి వారంతా హైదరాబాద్‌కు పరుగులు తీస్తుంటే ఉత్తరాదిలో ఉండే వారంతా మనవైపునకు వచ్చేసి జీవనోపాధిని పొందుతున్నారు. నెలకు రూ.20 నుంచి రూ.30 వేలలో వేతనాలు పొందుతున్నారు. కుటుంబంతో సహా అక్కడే ఉంటున్నారు. ఉమ్మడి ఖమ్మం ప్రాంతంలో గ్రానైట్ పనులు ఎక్కువగా ఉండటంతో తమ ప్రాంతాలను విడిచి ఇక్కడికి వచ్చేస్తున్నారు. చేసిన పనికి ఇక్కడ సరైన సమయానికి డబ్బులు ఇస్తారు. ఇక్కడివారు ఎంతో మానవతా దృ కృథం, నిజాయితీగా ఉంటారని వారి మాటల్లోనే చెప్పుకుంటున్నారు. మగ్గం వర్క్‌లకు ఇక్కడ డిమాండ్ ఉంది.మగ్గం డిజైన్లలో వారికి ఎక్కువ ప్రావీణ్యం ఉండటంతో పెళ్లిళ్ల సీజన్లో నెలకు రూ. 40 వేలు వరకు సంపాదిస్తున్నారు. సాధారణ సమయంలో నెలకు రూ. 15 నుంచి రూ.20 వేల వరకు వస్తాయని వారే చెప్తున్నారు. బ్లౌజులపై ఈ రకం డిజైన్లు వేసేవారు స్థానికంగా ఎక్కువగా లేకపోవడంతో వీరికి డిమాండ్ ఉంది.

**- 15 సంవత్సరాల అనుభవం : షారూక్, కోల్‌కత్తా**

మగ్గం వర్కులు చేయడంలో నాకు 15 సంవత్స రాల అనుభవం ఉంది. మాది కోల్‌కత్తాలోని మగోరహతే ప్రాంతం. అక్కడి నుంచి ఉపాధి కోసం వలస వచ్చాం. అక్కడ అన్ని పెద్ద కంపెనీలు ఉండటంతో ఉపాధి కోసం వలస బాట పట్టాం. ఒక్కొక్కరికి నెలకు



రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకు ఆదాయం వస్తుంది. హైదరాబాద్, కోల్‌కత్తా పాంత్రం నుంచి మగ్గం వర్క్స్ కావాల్సిన ముడి సరుకును కొనుగోలు చేస్తాం. ఇక్కడి వారు చాలా మందివారు. మాకు మంచి ఆదరణ చూపిస్తారు.

## ఏఈఓలకు శిక్షణ



తల్లాడ, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

సత్తుపల్లి డివిజన్ పరిధిలోని ఏఈఓలకు సత్తుపల్లి ఏడిఏ వి. శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో, మధిర ఏడిఏ ఎస్. విజయచంద్ర, టెక్నికల్ ఏఓ పవన్ శిక్షణ ఇచ్చారు. ఆధార్‌తో దేశంలోని ప్రతి పౌరునికి గుర్తింపు ఇచ్చినట్లుగానే ప్రతి రైతుకు 11 నెంబర్లతో విశిష్ఠ సంఖ్యని కేటాయించాలనే సంకల్పంతో ఈ శిక్షణ ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డివిజన్ ఏఓలు, ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడలపై ఆశక్తి చూపాలి: ఎస్సై



తల్లాడ, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

తల్లాడ ఎస్సై బి. కొండలరావు క్రీడాకారులకు క్రికెట్ కిట్‌ను బుధవారం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత క్రీడలపై ఆశక్తి చూపాలని, తద్వారా వారిలో క్రీడా నైపుణ్యత పెరగడమే కాకుండా దేహ దారుఢ్యత, మానసిక ఉల్లాసం పెంపొందుతుందన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులు ఎస్సైను శాలువాతో ఘనంగా సన్మానించి, సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ కానిస్టేబుల్ బాలాజీ, క్రీడాకారులు సురేష్, రాము, పెంటు, నాగి, భద్రి, రవి, సూరి తదితరులు ఉన్నారు.

## చెత్త రోడ్డుపై వేసిన వారికి 3వేలు ఫైన్



ఖమ్మం కార్పొరేషన్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని ఆక్స్ఫర్డ్ స్కూల్ ముందర చెత్త వేసినందుకు మున్సిపల్ శానిటేషన్ సూపర్వైజర్ సాంబయ్య 3వేలు జరిమానా విధించారు. జూబ్లీ క్లబ్ రోడ్లో పండ్ల వ్యాపారి రోడ్డు మీద పెట్టి పండ్లు అమ్ముతున్నందున వచ్చి పోయే వాహనదారులకు ఇబ్బంది కలగడంతో మున్సిపల్ అధికారులు పండ్ల వ్యాపారికి 1000 జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ తో పాటు జవాన్లు పాల్గొన్నారు.